

బుద్ధి చెప్పినా వైసీపీ నేతలు మారలేదు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక



అందెశ్రీ కన్నుమూత


సంపుటి : 03   సంచిక : 269 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం11-11-2025  సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ



- కొన్ని ప్రాంతాల్లో ఎగిసిన సునామీ అలలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రధాని సూచన
- అణు విద్యుత్ కేంద్రానికి ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడి

## బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం.. 77 ఏళ్లుగా మూడు గ్రామాల నిరసన



- బ్రిడ్జి లేకపోతే ఓటు వేయబోమని స్పష్టం చేసిన గ్రామస్థులు
- వర్షాకాలంలో నాలుగు నెలలు బాహ్య ప్రపంచంతో తెగిపోతున్న సంబంధాలు
- వైద్యం అందక ఏటా ప్రాణాలు కోల్పోతున్నామని గ్రామస్థుల ఆవేదన

బీహార్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి, మహిళా సంక్షేమం, యువత ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారాయి. కానీ, గయకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని కొన్ని గ్రామాలకు మాత్రం అభివృద్ధి అనేది 77 ఏళ్లుగా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తమ దశాబ్దాల డిమాండ్‌ను మిగతా.. 2లో

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ




- పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ
- బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు
- ఎన్డీఏ గెలుపునకు ప్రధాన్ కృషిని కొనియాడిన లోకేశ్
- ఒడిశా, హర్యానా ఎన్నికల్లో ఆయన పాత్ర అమోఘమన్న మంత్రి
- బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని ధీమా

ఎన్డీయే తరపున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమావేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం మిగతా.. 2లో

# ఎన్డీయేను గెలిపిస్తే బీహార్ సర్వతోముఖాభివృద్ధి.. బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ విజ్ఞప్తి

### ఎన్డీయే కూటమి తరపున బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఏపీ మంత్రి

- ఒక్క ఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది.. బీహార్ లో అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిక
- నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాకే బీహార్ లో పెద్దఎత్తున అభివృద్ధి
- వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైందని వ్యాఖ్య
- పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేశ్



"“ఒక్క ఛాన్స్” పేరుతో 2019లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైసీపీకి అవకాశం ఇచ్చి తీవ్రంగా నష్టపోయారు.. ఆ ఒక్క ఛాన్స్ వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఒక్క ఛాన్స్ వల్ల పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. మొత్తంగా ఒక్క ఛాన్స్ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు అదే పరిస్థితిని మీరు కొనితెచ్చుకోవద్దు. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకం.

## కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



చిత్తూరు జిల్లాలోని పలమనేరులో ఉన్న కుంకీ ఏనుగుల క్యాంప్ ఇందులో పదకొండు అంశాలను పొందుపరిచినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. నవంబరు 18, 19 తేదీల్లో హనుమాన్ కార్యక్రమ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయాలి అటవీ, పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని స్పష్టం

# అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి

- ఐటీ, ఫార్మా రంగాలను వారు ప్రోత్సహించారన్న ముఖ్యమంత్రి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు
- ఐటీ రంగానికి పునాది వేసిన నేత నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి



తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్య మంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధాన్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి మిగతా.. 2లో



## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ బీజేపీలో విలీనానికి ట్రయల్ రన్: మహేశ్ కుమార్ గౌడ్

- తెలంగాణలో కాంగ్రెస్ కు మంచిపేరు రాకుండా ఏ పని చేసినా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే వాటిని అడ్డుకున్నది బీజేపీ అన్నారు

: బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్?కు బీజేపీ సపోర్టు చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన తాము అధికారంలోకి వచ్చాక మిగతా.. 2లో

## 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్...

రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్



- ఏపీ సహా పలు రాష్ట్రాల్లో 81 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్
- దేశవ్యాప్తంగా 754 కేసుల్లో నిందితులుగా గుర్తింపు
- మొత్తం రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన ముఠా
- నిందితుల ఖాతాల్లోని కోట్లాది రూపాయలు ఫ్రీజ్
- డబ్బును బాధితులకు తిరిగి అందజేస్తామన్న పోలీసులు

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది



- హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం
- జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు
- కేటీఆర్ దశ బాగా లేదు... కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా
- పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు.

# ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు: మోహన్ భగవత్

- ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు ఇవ్వబోమన్న మోహన్ భగవత్
- రామ మందిరానికి కాంగ్రెస్ మద్దతిచ్చినా అండగా నిలిచేవాళ్లమని వెల్లడి
- కాషాయం మాకు గురువు లాంటిది, అందుకే ఆ జెండాను ఎగరేస్తాం అని వివరణ
- విమర్శలను పట్టించుకోం.. అవే మాకు మరింత ప్రచారం కల్పిస్తాయి అని వ్యాఖ్యలు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏ ఒక్క వ్యక్తికి గానీ, రాజకీయ పార్టీకి గానీ మద్దతు ఇవ్వదని, కేవలం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే విధానాలకు మాత్రమే కట్టుబడి ఉంటు ందని ఆ సంస్థ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్స వాల సందర్భంగా బెంగ ళూరులో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన ప్రసంగ కార్యక్రమంలో మిగతా.. 2లో

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం.. అమలులోకి ఆంక్షలు..!



- పార్టీల ముఖ్య నేతలు చివరి నిమిషం వరకు గెలుపు కోసం హోరాహోరీగా కృషి చేశారు.
- ఈ ఉప ఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది
- ఈ ప్రధాన పార్టీల మధ్య జరిగిన డైలాగ్ వార్ నియోజకవర్గంలో రాజకీయ వేడిని మరింత పెంచింది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం సాయంత్రం 6 గంటలకు ముగియడంతో నియోజకవర్గం అంతటా నెలకొన్న రాజకీయ సందడికి తెరపడింది. అభ్యర్థులు, ప్రధాన రాజకీయ పార్టీల ముఖ్య నేతలు చివరి నిమిషం వరకు గెలుపు కోసం హోరాహోరీగా కృషి చేశారు. రోడ్డుషోలు, బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు, మిగతా.. 2లో



## జంగిల్ సఫారీలో రాహుల్.. 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అంటూ బీజేపీ ఫైర్

- బీహార్ ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో రాహుల్ గాంధీ జంగిల్ సఫారీ
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరానికి హాజరైన రాహుల్
- బీజేపీ ప్రోద్బలంతో ఈసీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపణ
- మోదీ, అమిత్ షా, సీఈసీ కలిసి ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారన్న రాహుల్

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య ప్రదేశ్‌లో జంగిల్ సఫారీకి వెళ్లడం రాజకీ యంగా దుమారం రేపింది. ఈ పరిణామంపై భార తీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా విమర్శలు గుప్పిం చింది. రాహుల్ గాంధీకి 'ఎల్‌వోపీ' మిగతా.. 2లో

## జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహా సముద్రం లో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచి పోయాయి. జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహొకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది. ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది" అని ఆమె ప్రజలను హెచ్చరించారు. మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహొకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు.

## బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం..
## 77 ఏళ్లుగా మూడు గ్రామాల నిరసన

మొదటి పేజి తరువాయి

నెరవేర్చని పాలకులపై వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మోర్వార్ నదిపై వంతెన నిర్మించే వరకు ఓటు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు. పత్రా, హెర్వాంజ్, కేవల్‌డిహ్ అనే మూడు గ్రామాలకు చెందిన సుమారు 8,000 మంది ప్రజలు తరతరాలుగా ఒకే ఒక్క కోరిక కోసం ఎదురుచూస్తున్నారు. తమ గ్రామాలను బాహ్య ప్రపంచంతో కలిపే మోర్వార్ నదిపై ఒక వంతెన నిర్మించాలన్నదే వారి డిమాండ్. ఆ నదిని వారు "నిస్సహాయ నది"గా పిలుచుకుంటున్నారు. "బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం. 'పుల్ నహీ తో వోట్ నహీ' (వంతెన లేకుంటే ఓటు లేదు)" అని ఓ మహిళా ఓటరు స్పష్టం చేశారు. "77 ఏళ్లుగా అందరూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ హామీలు మాత్రం నెరవేర్చరు. వర్షాకాలంలో నదిలో నీటి మట్టం భుజాల వరకు వస్తుంది. మాకు అభివృద్ధి అంటే ఈ వంతెన నిర్మాణమే" అని ఆమె తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు ఈ గ్రామాలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు కోల్పోతాయి. నిత్యావసరాల కోసం మార్కెట్‌కు వెళ్లాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా, రైతులు తమ పంటను అమ్ముకోవాలన్నా ప్రాణాల మీద ఆశ వదులుకుని నదిని దాటాల్సిందే. అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లడం వీలుకాక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల పత్రా గ్రామానికి చెందిన సునీల్ విశ్వకర్మ అనే వ్యక్తికి అనారోగ్యం పాలవగా, నది దాటలేక సరైన సమయంలో వైద్యం అందక నది ఒడ్డునే ప్రాణాలు విడిచాడు. "నది వల్లే వాడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయాం. అంబులెన్స్ రాలేదు. ప్రైవేట్ వాహనం మాట్లాడితే అది నదికి అవతలి వైపు ఉండిపోయింది" అని విశ్వకర్మ తల్లి కన్నీరు పెట్టుకున్నారు. గర్భిణులు 39 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలోపే మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. "వర్షాకాలంలో ఏటా ఇక్కడ కనీసం ఇద్దరు ప్రాణాలు కోల్పోతారు. మా బతుకులు ఇంత దుర్భరంగా ఉన్నాయి" అని మరో గ్రామస్థుడు వాపోయారు.

## కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

: చిత్తూరు జిల్లాలోని పలమనేరులో ఉన్న కుంకీ ఏనుగుల క్యాంప్ ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏనుగులు కృష్ణ, అభిమన్యులకు ఆహారాన్ని అందించారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హీలింగ్ అండ్ నర్చరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్ ఎయిడ్ అండ్ వైల్డ్ లైఫ్ (హనుమాన్) కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఇందులో పదకొండు అంశాలను పొందుపరిచినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. నిర్ణీత వ్యవధిలో హనుమాన్ లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలను రూపొందించాలని డిప్యూటీ సీఎం అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. నవంబరు 18, 19 తేదీల్లో హనుమాన్ కార్యక్రమ విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ, పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని స్పష్టం చేశారు.

## 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్...
## రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి, రూ.95 కోట్ల మేర మోసా లకు పాల్పడిన 81 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరిపై దేశవ్యాప్తంగా 754 కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ పోలీసుల కథనం ప్రకారం, సైబర్ నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో... ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు చే పట్టింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 81 మందిని అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు, 58 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారు. నిందితుల నుంచి 84 సెల్‌ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న కోట్లాది రూపాయల నగదును సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫ్రీజ్ చేశారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఈ మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అరెస్టులతో దేశంలోని అనేక సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడినట్లయిందని అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ బీజేపీలో
## విలీనానికి ట్రయల్ రన్: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి

ఆర్ఎస్ చేయని అనేక పనులు తమ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కు మంచిపేరు రాకుండా ఏ పని చేసినా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ఖాయం అని ఈ రెండు పార్టీల విలీనానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓ ట్రయల్ రన్ అన్నారు. కిషన్ రెడ్డి, కేసీఆర్ మైత్రీ తెలియనిది కాదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే వాటిని అడ్డుకున్నది బీజేపీ అన్నారు. ఇతరుల కుటుంబ వివాదాల్లో తలదూర్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదని ఇవాళ మాగంటి గోపీనాథ్ తల్లి స్వయంగా పీఎస్ లో ఫిర్యాదు చేశారని అన్నారు. గోపీనాథ్ తల్లి, కుమారుడు చేస్తున్న ఆరోపణలపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అన్నారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

మొదటి పేజి తరువాయి

మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పంచుకున్నారు. బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం..
## అమలులోకి ఆంక్షలు..!

మొదటి పేజి తరువాయి

ఇంటింటి ప్రచారం వంటి కార్యక్రమాలతో నియోజకవర్గ ఓటర్లను ఆకట్టుకునేందుకు నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ఉప ఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ ఉపఎన్నికను ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలను నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా సీనియర్ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార వ్యూహాల వరకు పార్టీలు పక్కాగా ప్రణాళికలు రచించుకున్నాయి. ముఖ్యంగా డివిజన్ల వారీగా లెక్కలు వేసుకుంటూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాయి. ఈ ప్రధాన పార్టీల మధ్య జరిగిన డైలాగ్ వార్ నియోజకవర్గంలో రాజకీయ వేడిని మరింత పెంచింది. ఎన్నికల కమిషన్ (ఈసీ) ఆదేశాల మేరకు ప్రచారం ముగియడంతో నియోజకవర్గ పరిధిలో ఆంక్షలు అమలులోకి వచ్చాయి. సాయంత్రం 6 గంటల తర్వాత స్థానికేతరులు వెంటనే నియోజకవర్గ పరిధిని వదిలి వెళ్లాలని ఈసీ ఆదేశించింది. అంతేకాకుండా జూబ్లీహిల్స్ పరిధిలోని వైన్స్, పబ్బులను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ బైపోల్ బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నియోజకవర్గంలో 4 లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కోసం 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న ఓట్ల లెక్కింపు అనంతరం వెలువడనున్నాయి.

## ఎన్డీయేను గెలిపిస్తే బీహార్ సర్వతోముఖాభివృద్ధి.. బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

బీహార్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మరోమారు ఎన్డీయేను గెలిపించండి' అంటూ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బీహార్ యువతకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే కూటమి తరఫున మంత్రి లోకేశ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఆయన పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు. "ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నేను ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుత భారతీయ పౌరుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకం. బీహార్ యువత మరోమారు ఎన్డీయేను ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడి ప్రజలు ఎన్డీయేను గెలిపించాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఆ మూడు కారణాలు ఇవే..

లీడర్ షిప్ ట్రాక్ రికార్డు

స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్డీయేను గెలిపించాలి. ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్ లో నాని (నరేంద్ర మోదీ, నితీశ్ కుమార్) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోదీ, నాయుడు గారి నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక



వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే మోదీ లక్ష్యం.

డబుల్ ఇంజన్ సర్కారు

బీహార్, ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్ర బడ్జెట్ లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోంది. కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్డీయే ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారం కలుగుతుంది.

ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం

గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు.

ఆచరణ సాధ్యం కాని హామీలు నమ్మొద్దు

బీహార్ లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోందని, అలాంటి ఆచరణ సాధ్యంకాని హామీలను నమ్మొద్దంటూ బీహార్ యువతకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారత జాతి బలోపేతమవుతుందని అన్నారు. ఎన్డీయే భాగస్వామిగా డబుల్ ఇంజన్ సర్కారు వల్ల బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేశ్ చెప్పారు. కాగా, ఈ సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీశ్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు.



తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు. రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

## అభివృద్ధి కోసం చంద్రబాబు,
## వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

వేసిన పునాది హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని చెప్పారు. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం నగరానికే వచ్చాయని, ప్రపంచాన్ని శాసించే చాలా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. 2004-2014 మధ్య అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

### జంగిల్ సఫారీలో రాహుల్.. 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అంటూ బీజేపీ ఫైర్

మొదటి పేజి తరువాయి

అంటే 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అని ఎద్దేవా చేసింది. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "రాహుల్ గాంధీకి ఎల్‌వోపీ అంటే పర్యటనలు, పార్టీల నాయకుడు. బీహార్‌లో ఎన్నికలు జరుగుతుంటే ఆయన విహారయాత్రకు వెళ్లారు. ఎన్నికల్లో ఓడిపోయాక ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందిస్తారు" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోకుండా, తన ముఖానికి ఉన్న దుమ్మును వదిలి అద్దాన్ని తుడుస్తోందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శనివారం నర్మదాపురం జిల్లాలోని పచ్‌మర్హికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 6:15 గంటలకు ఓపెన్ జీపులో జంగిల్ సఫారీకి బయలుదేరి, పనార్‌పాని గేట్ వరకు సుమారు 10 కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ కార్య క్రమం అనంతరం ఆయన బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో జరిగే ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు.

## వరుసగా 8 సిక్సులు.. 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ...
## మేఘాలయ బ్యాటర్ వరల్డ్ రికార్డ్

ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఓ భారత ఆటగాడు సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. మేఘాలయకు చెందిన 25 ఏళ్ల ఆకాశ్ కుమార్ చౌదరి కేవలం 11 బంతుల్లోనే అర్ధ శతకం సాధించి అద్భుతం చేశాడు. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. వివరాల్లోకి వెళితే, సూరత్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మేఘాలయ భారీ స్కోరు దిశగా సాగుతోంది. జట్టు స్కోరు 576/6 వద్ద 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఆకాశ్ కుమార్ చౌదరి ఆరంభం నుంచే విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. అరుణాచల్ బౌలర్ లిమార్ దాబీ వేసిన ఒకే ఓవర్‌లో ఏకంగా 6 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత ఓవర్ తొలి రెండు బంతుల్లోనూ సిక్స్ లు కొట్టాడు. వరుసగా 8 సిక్సర్ల సాయంతో కేవలం 11 బంతుల్లోనే 50 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. చివరికి 14 బంతుల్లో 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం మేఘాలయ 628/6 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. బ్యాటింగ్‌లోనే కాకుండా, బంతితోనూ ఆకాశ్ రాణించి తొలి వికెట్ పడగొట్టడం విశేషం. ఈ ప్రదర్శనతో ఆకాశ్ పలు రికార్డులను బద్దలు కొట్టాడు.

## ఉగ్రదాడులకు ప్లాన్
## చేస్తున్న హైదరాబాదీ అరెస్ట్..!

: దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉగ్రదాడులు నిర్వహించడానికి కుట్రపన్నుతున్న ముగ్గురు వ్యక్తులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసింది. ఈ ముఠా దేశంలో దాడులు చేసేందుకు ఆయు ధాలు సరఫరా చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. వీరిని గుజరాత్ రాష్ట్రంలోని ఒక టోల్ ప్లాజా సమీ పంలో ఏటీఎస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ ఏటీఎస్ పట్టుకున్న ఈ ముగ్గురిలో హైదరాబాద్ నగరానికి చెందిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ ఉండటం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అరెస్ట్ అయిన మిగతా ఇద్దరు వ్యక్తులు మొహమ్మద్ సుహెల్, ఆజాద్ సైఫ్ గా అధికారులు గుర్తించారు. ఏటీఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ముగ్గురూ గత ఏడాది కాలంగా ఏటీఎస్ నిఘాలో ఉన్నారు. దేశవ్యాప్తంగా ఉగ్రవాద దాడులు చేసేందుకు కుట్ర పన్నుతూ, అందుకు అవసరమైన ఆయుధాలను సరఫరా చేస్తూ ఉండగా వారిని అరెస్టు చేసినట్లు ఏటీఎస్ పేర్కొంది. పట్టుబడిన వ్యక్తులపై అధికారులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. దేశంలో దాడులకు వారి ప్రణాళికలు, ఈ కుట్రలో పాల్గొన్న ఇతర వ్యక్తుల వివరాలపై ఏటీఎస్ దృష్టి సారించింది.

## బుద్ధి చెప్పినా వైసీపీ నేతలు మారలేదు

ప్రజలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పినా వైసీపీ నేతల వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, అభివృద్ధి అంటే వారికి తెలియదని విశాఖపట్నం టీడీపీ ఎంపీ శ్రీభరత్ విమర్శించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారంటూ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావడం, రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్ కు, ఆయన పార్టీ నేతలకు అస్సలు ఇష్టం లేదని ఆరోపించారు. విశాఖలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన 'యూనిటీ మార్చ్'లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి మంచి చేసేందుకు ప్రపంచస్థాయిలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తుంటే, అదే సమయంలో వైసీపీ ర్యాలీలు చేపట్టడం దురదృష్టకరమని అన్నారు. పేదలను ఎప్పటికీ పేదరికంలోనే ఉంచాలన్నదే వైసీపీ సిద్ధాంతమని, అందుకే తమ హయాంలో పెట్టుబడిదారులను భయపెట్టి పంపించేశారని మండిపడ్డారు.

## అందెశ్రీ కన్నుమూత

తెలంగాణలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ(64) తుదిశ్వాస విడిచారు . ఆదివారం రాత్రి ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇంట్లోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో, కుటుంబ సభ్యులు ఆయనను గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. సోమవారం ఉదయం 7:25 గంటలకు అందెశ్రీ చనిపోయినట్టు వైద్యులు వెల్లడించారు. ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా. అందెశ్రీ ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాంలోని రేబర్తిలో జూలై 18, 1961లో జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2025 జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నగదు పురస్కారం అందుకున్నారు.

## ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు: మోహన్ భగవత్

మొదటి పేజి తరువాయి

ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రశ్నకు భగవత్ బదులిస్తూ, "మేము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వం. ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనబోము. సమాజాన్ని ఏకం చేసే పనిలో సంఘ్ నిమగ్నమై ఉంది. కానీ రాజకీయాలు స్వభావరీత్యా విభజనకారిగా ఉంటాయి" అని వివరించారు. దేశానికి మేలు చేసే విధానాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, తమ ప్రభావాన్ని ఉపయోగించి సరైన విధానాలకు అండగా నిలుస్తామని తెలిపారు. "ఉదాహరణకు, అయోధ్యలో రామ మందిరం కావాలని మేము కోరుకున్నాం. ఆ లక్ష్యం కోసం నిలబడిన వారికి మా వలంటీర్లు మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో బీజేపీ ఆ ఉద్యమంలో ఉంది కాబట్టి వారికి మద్దతిచ్చాం. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా కార్యకర్తలు ఆ పార్టీతోనే నిలబడేవారు" అని ఆయన తేల్చిచెప్పారు. "మాకు ఏ పార్టీ సొంతం కాదు, అలాగని ఏ పార్టీ పరాయిదీ కాదు. ఎందుకంటే అవన్నీ భారతీయ పార్టీలే. మేము 'రాష్ట్ర నీతి'కి మద్దతిస్తాం, 'రాజనీతి'కి కాదు. ఈ దేశం ఏ దిశలో పయనించాలనే దానిపై మాకు ఒక దార్శనికత ఉంది. ఆ దిశగా ఎవరు పనిచేసినా వారికి మా మద్దతు ఉంటుంది" అని భగవత్ పేర్కొన్నారు.

జెండా వివాదంపై స్పష్టత

జాతీయ జెండాకు బదులుగా ఆర్ఎస్ఎస్ ఎందుకు కాషాయ జెండా (భగవా ధ్వజ్)ను ఉపయోగిస్తుందన్న ప్రశ్నకు ఆయన వివరణ ఇచ్చారు. "సంఘ్ 1925లో ప్రారంభమైంది. మాకు ఒక గురువు అవసరం. కానీ వ్యక్తిని గురువుగా స్వీకరిస్తే, వారికి పరిమిత ఆయుష్షు ఉంటుంది. అందుకే శాశ్వతంగా ఉండే మన సంస్కృతికి,



హిందూత్వానికి ప్రతీకగా కాషాయ జెండాను గురువుగా స్వీకరించాం" అని తెలిపారు. జాతీయ జెండాను 1937లో ఖరారు చేశారని, దాని రూపకల్పన జరిగినప్పటి నుంచి తాము త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూనే ఉన్నామని అన్నారు. "ప్రైవేట్ సంస్థలు జాతీయ జెండాను ఎగురవేయవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత, జనవరి 26, ఆగస్టు 15న అన్ని శాఖలలో జెండా వందనం చేస్తున్నాం. కమ్యూనిస్ట్ పార్టీకి ఎర్ర జెండా, కాంగ్రెస్‌కు వారి జెండా ఉన్నట్లే, మాకు కాషాయ జెండా ఉంది. ఇందులో వివాదం ఏమీ లేదు" అని స్పష్టం చేశారు. మీడియా విమర్శలపై స్పందిస్తూ, "ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొందరి పని సంఘ్ గురించి సందేహాలు రేకెత్తించడమే. వారి విమర్శల వల్లే మాకు మరింత ఆదరణ పెరుగుతోంది. నిజం తెలిసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు. మేము వాటిని పట్టించుకోకుండా దేశం కోసం మా పని మేము చేసుకుంటూ పోతాం" అని మోహన్ భగవత్ అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్ యస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్క్ కి వర్చ్యువల్‌గా శంకుస్థాపన

**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం గంగపాలెం గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్క్ కి వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సబ్ కలెక్టర్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , అలాగే కూటమి నాయకులు సోమవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్క్ ప్రాజెక్టు, ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు సృష్టించడం, తద్వారా గ్రామస్థుల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలకు పెద్ద వరంగా నిలుస్తుంది.



## ఈ నెల 15న వజ్రకూటం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

సోమవారం వైభవంగా పందిరి రాట,పసుపు వాయి ముహూర్తం





**ప్రత్తిపాడు నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో ఈ నెల 15 వ తేదీన జరగనున్న శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కీర్తి వెంకట సుభాష్ మాట్లాడుతూ కళ్యాణం జరిగే రోజున ఉదయం 8 గంటల నుండి పూర్ణకుంభాలతో గ్రామోత్సవం,9 గంటలకి హోమం, 10 గంటల నుండి 12 గంటల వరకు కళ్యాణం,అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 8:45 నిమిషాలకు వెంకటేశ్వర స్వామి ఆలయం నందు పందిరి రాట వేయుట మరియు పసుపు వాయి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ సత్యవతి దంపతులు మరియు వజ్రకూటం మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్,సకురు విష్ణు మూర్తి,కోలా ఈశ్వరుడు,చిన్నారి దొరబాబు,కీర్తి శ్రీనివాస్,కేళంగి సూర్యారావు,కేళంగి బుచ్చిరాజు,కీర్తి నాగేశ్వరరావు,కీర్తి రమణ,కీర్తి రాజు,కేళంగి నాగేశ్వరావు,కేళంగి సుబ్బారావు,కర్రి సత్యనారాయణ,కేళంగి తాతారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు

## కుమ్మర పుట్లులో ప్రమాణస్వీకారానికి టిడిపి నాయకులు తరలి రావాలి

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి "తోటాదోర బాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పాడేరు నియోజకవర్గం కుమ్మరి పుట్టు లో జరిగే దిల్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు , యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారానికి కార్యక్రమానికి తరలిరావాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దొరబాబు మాట్లాడుతూ పాడే నియోజకవర్గ ఐదు మండలాల్లో ఉన్న వివిధ కమిటీలు సభ్యులు పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలోకుమ్మరిపుట్టిలో జరిగే కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు, సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో బాలారం గ్రామ కమిటీ అధ్యక్షుడు బంటు లక్ష్మణ్ బూధ రాళ్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు కూని శెట్టి చంద్ర రావు, బకులూరు అధ్యక్షుడు పోట్టిక అర్జున్, యూత్ ఇన్చార్జి పంద్రా బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## చిల్లంగిలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం





**నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి శ్రీనివాసనగరంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పవిత్ర కార్తీక మాసంలో మూడో సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి వేకువ జామున నుండి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారికి అన్నాభిషేకం చేసి సుమారు 5 వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయగా జగపతినగరం,కిర్లంపూడి,చిల్లంగి, వేలంక,గెద్దనాపల్లి గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక పర్యటనలో వాసవి క్లబ్ వారు సేవా కార్యక్రమాలు.





**ఆలమూరు నవంబర్ 10(అఖండ భూమి న్యూస్):** జై వాసవి జై జై వాసవి. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక పర్యటన జరిగినది. సమావేశం చొప్పెల్లలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పేరూరి బంగారు బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు రీజియన్ %×ు%, రీజియన్ %ు% లోని ఓకే చోట 9 క్లబ్స్ వారు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్, వాసవియన్ గోల్డెన్ కేసిజీఎఫ్ ఎండూరి రాఘవ కుమారి మరియు వారి టీమ్ వైశ్యగవర్నర్ వాసవియన్ బోడా వీర్రాజు,ట్రెజరర్ వివిన్ సుధీర్, ఆర్ సి వివిన్ నూలి వివిన్ లక్ష్మణ స్వామి, జెడ్ సి వివిన్ కె.దుర్గాప్రసాద్,ఆర్ సి వివిన్ వెత్స సౌజన్య,వెత్స స్వాతి,ఐపీసీ పేరూరి. నాగరామారావు,ఐపీసీ పేరూరి నాగ వెంకట విశ్వ ప్రసాద్,ఐపీసీ గుళ్లపూడి రామశేషరావు గుప్తా,జంగల జ్యోతి ప్రియ,కట్టమూరి వెంకటేశ్వర రావు,9 క్లబ్ ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్ లు పాల్గొన్నారు. చొప్పెల్ల,చెముడులంక,మూలస్థానం,బుర్రిలంక, కడియపులంక,ఆత్రేయపురం, నవాబుపేట,దుళ్ళ క్లబ్స్ మరియు ఇతర క్లబ్ ల ప్రెసిడెంట్స్,వాసవియన్స్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పేదలకు చీరలు,దుప్పట్లు,బియ్యం, కూరగాయలు,బుక్స్,గోమాతలకు తవుడు మరియు వచ్చిన వాళ్లకు అతిధి సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవియన్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ఈవారం అన్నా క్యాంటీన్ దాత కీర్తిశేషులు స్వర్గీయబొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందినకీర్తిశేషులు స్వర్గీయబొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్న క్యాంటీన్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గారగా గోవిందు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, రాయి సాయి, పీలా మహేష్, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, య ల్లమిల్లి సీఎం, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, మాజీ ఎంపీటీసీ అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ - పోలీస్ శాఖల పనితీరును పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలి

ప్రైవేట్ మాఫియా శక్తుల ఆదేశాలను మాత్రమే అమలు చేస్తు అవినీతికి మార్గం వెతుక్కుంటున్న రెవెన్యూ పోలీస్ శాఖలు.

రెవిన్యూ - పోలీస్ శాఖల పనితీరుపై ఒక అధ్యాయనం జరిపించాలి .

ఏ మాత్రం ఉపయోగం లేని కొన్ని ప్రభుత్వ సంస్థలను రద్దు చేయాలి .

కొన్ని ప్రభుత్వ విభాగాలను హోమ్ శాఖలో అనుసంధానం చేయండి.

పోలీస్ పిర్యాదు లను బాధితుని మొబైల్ నుండి నేరుగా చేసుంకునే సౌలభ్యం కల్పించండి ..

మేడా శ్రీనివాస్, సూచనలు,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**రాజమహేంద్రవరం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అధికార దుర్వినియోగ నేరాలకు యావజ్జీవ కారాగార శిక్షలు అమలు చేసే విధంగా నూతన చట్టాలను అమలు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ కోరారు . ప్రభుత్వంలో అనేక శాఖలు పని పాటు లేకుండా నిద్రావస్థలో జోగుతున్నాయి . కేవలం జీతాలు తీసుకోవటానికి , అవినీతి సొమ్ములు దోచుకోవటానికి , ప్రభుత్వ నిధులను స్వాహా చేయటానికి మాత్రమే ఆ శాఖలు పని చేస్తున్నాయి . కొన్ని శాఖలు ప్రజలతో సంబంధం లేకుండా భాద్యతారాహిత్యంగా కాలక్షేప విధులు నిర్వహిస్తున్నాయి . అలాంటి ప్రభుత్వ శాఖలు మూలంగా ప్రజా ధనం తీవ్రంగా నష్ట పోతుంది. అభివృద్ధి పేరుతో సర్వ నాశనాన్ని కోరుతున్నారు . కొన్ని ప్రభుత్వ శాఖలు ఉన్నట్టో లేనట్టో కూడా తెలియని స్థితిలో ఉనికిని చాటుకుంటున్నాయి . సంబంధిత అధికార ఉన్నత యంత్రాంగం చోద్యం చూస్తు ప్రేక్షక పాత్రకు పరిమితం అవుతున్నాయి . అలాంటి ప్రభుత్వ శాఖలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే రద్దు చేయాలి . లేకుంటే ప్రభుత్వ సంస్థల పట్ల ప్రజలకు విశ్వాసం కోల్పోయి అక్రమాలకు కేంద్ర బిందువుగా మకిలి పట్టిస్తున్నారనే వ్యతిరేకత ఏర్పడుతుందని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు . రెవిన్యూ - పోలీస్ శాఖల పనితీరుపై ఒక అధ్యాయనం జరిపించాలి . ఈ రెండు శాఖలు ప్రభుత్వ నిబంధనలు , ఆదేశాలను అమలు చేయకుండా ప్రైవేట్ మాఫియా శక్తుల ఆదేశాలను మాత్రమే అమలు చేస్తు అవినీతికి మార్గం చేసుకుంటున్నాయి . రెవిన్యూ, పోలీస్ శాఖల కారణంగా ఒక భద్రత, భరోసా అనే నమ్మకం గల ప్రజానీకం ఎవరైనా ఉన్నారా ! రెవిన్యూ శాఖ మూలంగా ప్రజల ఆస్తులకు , పోలీస్ శాఖ మూలంగా ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోయింది . రెవిన్యూ శాఖ విధులు భూ నేరగాళ్లు , పోలీస్ శాఖ విధులు నేరగాళ్లు స్వేచ్ఛగా తిరగడానికి మాత్రమే ఉపయోగపడున్నాయి . సామాన్య ప్రజలు , బాధితులు ఎవరైనా పోలీస్ , రెవిన్యూ కార్యాలయాలకు వెళ్లి నమ్మకంగా హక్కులు పొందే విశ్వాసం ప్రజలకు లేకపోయింది . ఒక రౌడీ పెరగటానికి , భూ నేరాలు విస్తరించాటానికి ఈ రెండు శాఖల్లో ఉన్నటువంటి బారి అవినీతే ప్రధాన కారణం. ఈ రెండు శాఖలు ఈ స్థాయిలో అవినీతి కూపంగా మారటానికి ముఖ్యంగా నేటి పాలకుల అక్రమ చర్యలే కారణం అని బావించాలి . రెవిన్యూ - పోలీస్ శాఖల్లో మెరుగైన సంస్కరణలు అమలు చేసే విధంగా ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టక పోతే ప్రజల్లో అంతర్యుద్ధం వచ్చే ప్రమాదం వుందని , ప్రజల ఆస్తులకు , మానవ హక్కులకు భద్రత లేని విధంగా ఆటవిక పాలనను తలపిస్తుందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు . ప్రస్తుతం వాహనాలకు బారిగా పన్నులు వసూలు చేసేది రవాణా శాఖ , రోడ్ల ను మంచిగా నిర్వహిచేది రోడ్స్ %ఒ% బిల్డింగ్స్ శాఖ , వాహనాల రికార్డుల పరిశీలింది రవాణా శాఖతో పాటుగా ట్రాఫిక్ పోలీస్ ల పనిగా ఒక దానికి ఒకటికి సంబంధం లేని మూడు ప్రభుత్వ శాఖలు ప్రస్తుతం పర్యవేక్షిస్తున్నాయని , మూడింటిని కలిపి హోమ్ శాఖ పరిధి లోకి తెచ్చి ప్రజలకు మంచి రోడ్లు నిర్మించి పన్నులు వసూలు చేస్తే ప్రమాద నివారణ లతో పాటుగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో మంచి ఆదాయం సమాకూరుతుంది . ప్రజల మన్ననలు కూడా దక్కుతాయి . నేటికి ఆనాటి కాలం చెల్లిన కొన్ని బ్రిటిష్ విధానాలానే అమలు చేస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు . ఈ మూడు విభాగాలను ఇప్పటికైనా ఏకం చేసే నిర్ణయాలు ప్రభుత్వం చేపడితే మంచి పాలనకు మార్గం అవుతుంది . అవినీతిని నియంత్రించ గల దమ్ము లేని శాఖ ప్రస్తుత ఏసిబి శాఖ , తూనికలు కొలతల శాఖ ఎందుకుందో కూడా దానికే తెలియని శాఖ , ఇరిగేషన్ , ఫుడ్ సేఫ్టీ , డ్రగ్ కంట్రోల్ , ఆరోగ్య విభాగం, అగ్రికల్చరి , నిఘా విభాగం, పట్టణాభివృద్ధి విభాగం , దేవాదాయ ధర్మాదయ విభాగం , నీటి కాలుష్య నివారణ విభాగం , చైల్డ్ ఏడ్యూకేషన్ విభాగం , మానవ హక్కుల రక్షణ విభాగ శాఖల పనితీరు కారణంగా ప్రజలకు ఏ ఉపయోగం లేదు అనేది వాస్తవం. ఈ శాఖల ప్రస్తుత విధులు ప్రజలను పట్టి జలగల వలే పీడించటం, ప్రభుత్వ నిధులను కొల్లగొట్టటం తప్ప ఎందుకు ఉపయోగం లేదు . ఈ తుప్పు శాఖలను తక్షణమే రద్దు చేసి ఆ స్థానంలో మెరుగైన సంస్కరణలతో ప్రజలకు మేలుచేసే విధంగాను ప్రభుత్వ ప్రతిష్టను కాపాడే కొత్త శాఖలను ఏర్పాటు చేయాలి . మార్పు జరగకపోతే ఈ శాఖల పనితీరు పై నిరుత్సాహం తోనే అనుసరితున్న ప్రజలు ఏదో ఒక రోజు ఆగ్రహించక తప్పదని ఆయన హెచ్చిరించారు . 3ప్రస్తుతం ఎంతో ముందంజలో ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానంతో బాధితులు ఇచ్చే పోలీస్ పిర్యాదులను నేరుగా బాధితుని మొబైల్ నుండే ఆన్లైన్ పిర్యాదు చేసుకునే సౌలభ్యం కొంతమేరకు బాధితునికి ఊరటనిస్తుందని ప్రభుత్వాలు గ్రహించి అమలు చేయాలి . పోలీస్ స్టేషన్ కు వెళ్ళే బాధితుల వెతలు వర్ణనాతీతం . పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన బాధితుడు కన్నా నేరస్తుడే స్వేచ్చగా దర్జాగాను వుంటున్నాడు . బాధితునికి నిరాశ నిస్పృహ మాత్రమే మిగుతులుతుంది . బాధితుడు ఒక ముడి సరుకుగా అవినీతి అధికారికి ఆహరంగా కారుతున్నారు. పోలీస్ ఠాణాలు తోను, తహసీల్దార్ కార్యాలయం తోను దైర్యంగా నమ్మకంగా వుండే ప్రజానీకం నేడు లేకపోయింది . అధికార దుర్వినియోగం, అవినీతి చర్యలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులకు యావజ్జీవ కారాగార శిక్షలు విధించే విధంగా ప్రస్తుత చట్టాలను సవరించాలని , ప్రస్తుత చట్టాలకు వాటిని అమలు చేస్తున్న పోలీస్ ఠాణా లను , తహసీల్దార్ కార్యాలయాలను ఆశ్రయించటానికి బాధితులే భయపడుతున్నారు అంటే పాలన ఎంత ఘోరంగా వుందో అర్థచేసుకోగలరు. నేడు అవినీతి , అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు , అధికార దుర్వినియోగమే శాసనాలుగా పాలిస్తున్నాయి . బ్రిటిష్ , మోఘల్ , కాలకేయులకు మించిన రాక్షస పాలన ప్రజాస్వామ్యం ముసుగులో అమలు జరుగుతున్న ఏకైక పాలన మన భారతదేశంలో నని చెప్పుకోవటానికి సిగ్గుగా వుందని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర మనస్థాపం చెందారు .. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెంద్యాల కామరాజు అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణ మూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , దోషి నిషాంత్ , దుడ్డే త్రినాద్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , వల్లి శ్రీనివాసరావు , యర్రా బాల మురళి కృష్ణ , చల్లా సాంబశివరావు , కందివలస రమణ , కందివలస హైమావతి , చల్లా అఖిల్ అడపా శేషగిరి , మాసా అప్పాయమ్మ ,మాసా కమల, నాగూరు దుర్గ , తదితరులు పాల్గొనియున్నారు ..

# మున్సిపల్ కార్పొరేషన్ వారు కుక్కల, కోతుల, భిక్షాటన చేయు వారి బెడద నుంచి రాజమహేంద్రవరం ప్రజలను రక్షించాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి



**రాజమహేంద్రవరం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో అడిషనల్ కమిషనర్ వారికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి రాజమహేంద్రవరంలో కుక్కలు, పందులు, కోతులు బెడద లేకుండా చేయాలని అలాగే భిక్షాటన చేయువారి బెడద లేకుండా చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో కుక్కలు, పందులు, కోతులు, భిక్షాటన చేయు వారి బెడద చాలా ఎక్కువగా ఉందని దానిని నిర్మూలించడంలో మున్సిపల్ యంత్రాంగం మొత్తం విఫలమయ్యారని అంటూ రాష్ట్రంలో భిక్షాటన చేయటాన్ని నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జీవో విడుదల చేశారని, అలాగే సుప్రీంకోర్టు వారు కుక్కలను కట్టడి చేసి జన నివాస ప్రాంతాల్లో కుక్కలు, పందులు, ఆవులు తిరగకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా మున్సిపల్ అధికారులు తస్సరాం చేస్తున్నారని, 2027లో రాజమహేంద్రవరంలో గోదావరి నదికి పుష్కరాలు జరగబోతున్నాయని ఇప్పటినుండి కుక్కల, పందుల, కోతుల మరియు బిక్షాటన చేయు వారి బెడద నివారించకపోతే వచ్చే భక్తులు కూడా భయ పడతారని అందువలన మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు ఇప్పటినుండే తీసుకోవాలని అన్నారు. బిక్షాటన చేయు వారిలో ఈ 50% గంజాయి తాగడం, అమ్మడం వంటి అసాంఘిక కార్యక్రమాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేసేవారు ఉన్నారని వారిని పోలీసు వారు గుర్తించి వారిపై తగు చర్యలు వెంటనే తీసుకొని రాజమహేంద్రవరం ప్రజలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సెక్రటరీ బెజవాడ రంగా, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, నగర ఎస్సీ సెల్ చైర్మన్ బత్తిన చంద్రరావు, జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్స్ చైర్మన్ కిషోర్ జైన్, సురేష్, సతీష్, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో వైసీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ఈ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రజల పక్షాన నిలబడుతూ విద్యా రంగంలో ప్రభుత్వ విధానాలను కాపాడటమే తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా వెన్నా శివ ప్రమాణ స్వీకార మహోత్సవం







**ప్రత్తిపాడు, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆశీస్సులతో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన వెన్నా ఈశ్వరుడు (శివ) విజయవాడ రోడ్డు భవనాల శాఖా కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు,ఎండి శ్రీనివాసరావు సమక్షంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా వెన్నా శివ కూటమి శ్రేణులతో కలిసి తన స్వగ్రామం కత్తిపూడి నుండి భారీ కార్ల ర్యాలీతో విజయవాడ బయలుదేరి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి శ్రేణులతో కలిసి వెన్నా శివ విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,సీనియర్ నాయకులు పర్వత సురేష్,బద్ది రామారావు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి సుభాష్,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,నాయకులు రాజాల చిట్టిబాబు,పోలం చిన్నా, సాదనాల లక్ష్మిబాబు,గ్రంధి చక్రి,రౌతు శివ, జ్యోతుల శివ,గాబు శివ తదితరులు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై వెన్నా శివని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందెశ్రీ మరణం కవిత లోకానికి తీరనిలోటు



జానీ మియా....

**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం కవిత లోకానికి తీరని లోటు అని ప్రముఖ కవి, రచయిత షేక్ జానీ మియా అన్నారు. సోమవారం నాడు అందెశ్రీ మరణ వార్త విన్న ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ గీత రచయిత, అనేక చైతన్యవంత గీతాలు రచించిన అందెశ్రీ తన పాటలతో ప్రజలను చైతన్యపరిచారని గుర్తు చేశారు. దాశరధి పురస్కార అవార్డును పొందిన ఆయన తన కవితలతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన గొప్ప పోరాటయోధులు అని కొనియాడారు. ఆయన మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు....

# అందేశ్రీ మరణం యావత్ తెలంగాణకు తీరని లోటు



ప్రభుత్వ విప్ బీర్ల....

**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ మరణవార్త యావత్ తెలంగాణను దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం నాడు ఆయన అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించిన ఆయన గీతాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని చెప్పారు, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు....

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

– పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భద్రాచలం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది.అట్టి చెక్కుల వివరాలు చల్లపల్లి శ్రీ వంశీ, దుమ్ముగూడెం మండలం, 60,000రూ.,,లు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ఎం సీతమ్మ మరియు మండలం నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డుపై బైఠాయించిన మహిళలు....



**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని బస్టాండ్ వెనుక గల జంగాల కాలనీలో బోరు నుండి నీటి సరఫరా నిలిచి నెల రోజులు అవుతున్న పట్టించుకునే నాధుడే లేక, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మహిళలు అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా స్పందించిన ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సరఫరా పైప్ లైన్ పాడైపోయిందని అన్నారు. 120 మీటర్ల పైప్ లైన్ కావాలని గ్రామపంచాయతీలో నిధులు లేక, పైపులు వేయించలేకపోతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా ఎల్లమ్మ మాట్లాడుతూ నెల రోజులుగా నీటి సరఫరా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయింది. వెంటనే తమకు నీటి సరఫరా కల్పించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరింది. వార్డు ప్రజల సమస్యలను తీర్చే ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు స్వప్న, బాలమణి, సత్తెమ్మ, లచ్చమ్మ, రమ్య, మంజుల, మంగమ్మ, రజిత, అనిత, చెండెమ్మ, విజయలక్ష్మి, రాజిరెడ్డి, చంద్రమౌళి గౌడ్, నరసయ్య, కిష్టయ్య, విశ్వనాథం గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం కేంద్రానికి చెందిన నీల ఆంజనేయులు కుమారుడు రాజేష్ అనారోగ్యంతో బాధపడుతుంటే నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సి 3,00,000/- రూపాయలు కాపీని రాజేష్ కి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుటుంబసభ్యులు మాట్లాడుతూ. అడగగానే వెంటనే స్పందించి వైద్యం కోసం ప్రభుత్వం నుండి 3,00,000/- రూపాయలు ఇప్పించినందుకు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్....



**ఆలేరు నవంబర్ 10.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డుకు చెందిన పేదింటి ఆడ కూతురు మయూరి వివాహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా మయూరి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, మహిళా నాయకురాలు సోనీ, కాంగ్రెస్ నాయకుడు కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి సాయిరాం, మయూరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యుత్ ప్రమాదంలో పాడి గేదే మృతి....

**యాదగిరిగుట్ట నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని మైలారి గూడెం గ్రామానికి చెందిన పాడి రైతు పసుల ఐలయ్య పాడిగేదే ఆదివారం సాయంత్రం రామాజీపేట గ్రామ శివారులో విద్యుత్తు ప్రమాదంలో మరణించింది. పాటికి అదే విలువ సుమారు 1,50,000 ఉంటుందని సమీప రైతులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం జరిగిందని రైతులు ఆరోపించారు. పాడి రైతు ఐలయ్యకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు....

# పాకిస్థాన్ ను ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు....!

దాయాది దేశానికి అర్థమయ్యే భాషలోనే జవాబివ్వాలన్న మోహన్ భగవత్..

మనం శాంతి కోరుకుంటుంటే పాక్ మాత్రం అశాంతిని రగులుస్తోందని ఆరోపణ

ప్రతిసారీ ఓడించడం ద్వారానే పాక్ కు బుద్ధి చెప్పాలన్న ఆర్ఎస్ఎస్ చీఫ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుందని, పొరుగు దేశాలతో సఖ్యతతో మెలగాలని కోరుకుంటుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. అయితే, పొరుగు దేశమైన పాకిస్థాన్ మాత్రం మనతో శాంతియుతంగా ఉండాలని అనుకోవడం లేదని ఆయన ఆరోపించారు. భారత దేశానికి హాని కలిగించడం ద్వారానే పాక్ సంతృప్తి చెందుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో మనం ఎల్లప్పుడూ శాంతి కోరుకోవడం మంచిది కాదని, పాక్ కు అర్థమయ్యే భాషలోనే జవాబివ్వడం మంచిదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కు నష్టం కలిగేలా ప్రతిసారీ ఓడిస్తూనే ఉండాలని చెప్పారు. అప్పుడు పాక్ శాశ్వతంగా పశ్చాత్తాపం చెందక తప్పదని అన్నారు. శాంతిని కోరుకోని వారికి అశాంతిని రుచి చూపించడం ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. 1971లో భారత సైన్యం ధాటికి పాకిస్థాన్ 90వేల మంది సైనికులను కోల్పోయిందని, అయినా సరే ఆ దేశ పాలకులకు బుద్ధి రాలేదని విమర్శించారు. భారత్ ను తాము చేయగలిగింది ఏమీలేదని పాక్ కు అర్థమయ్యే వరకూ ప్రతి దాడి చేయాలన్నారు. సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పాక్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజాయతీగల స్నేహితుడిగా భారత్ కు సహకరిస్తేనే మీకు మేలు కలుగుతుందని పాకిస్థాన్ కు భగవత్ హితవు పలికారు.

# ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆన్‌లైన్ భద్రతను పెంచేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ చారిత్రాత్మక ఆదేశాలు జారీ చేసింది. ప్రపంచంలోనే ఇది తొలి నిర్ణయంగా నిలిచింది.

# హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర భగ్నం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ కేంద్రంగా ఐసిస్ ఉగ్రకుట్ర బట్టబయలైంది.ఇంట్లోనే రైసిన్ అనే ప్రమాదకర రసాయనం తయారు చేసిన వైద్యుడు మొహియుద్దీన్‌తో పాటు ముగ్గురిని అరెస్ట్ చేసింది. దేశంలో విధ్వంసం సృష్టించే యత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. మొహియుద్దీన్ అరెస్టుతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. అతనికి నగరంలో ఉన్న సంబంధాలపై విచారణ కొనసాగుతోంది.

# జాతీయ రహదారుల ప్రమాదాలపై సుప్రీంకోర్టు సీరియస్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాజస్థాన్, తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు స్వయంగా విచారణకు దిగింది. %చీఎ%, కేంద్ర రవాణా శాఖలు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. హైవేలపై అనుమతి లేని దాబాలు, రహదారి పరిస్థితులు, కాంట్రాక్టర్ల పనితీరుపై పూర్తి సర్వే చేయాలని స్పష్టం చేసింది.

# అన్నమ్మను సన్మానించిన రాములు....



**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన తూర్పాటి అన్నమ్మ ఇటీవల తాను రచించిన రచనకు గాను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉత్తమ కవితగా ఎంపికైన సందర్భంగా సోమవారం నాడు ఆలేరు తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు అన్నమ్మ నివాసానికి వెళ్లి శాలువాలతో సన్మానించారు. ఆమె మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పుర ప్రముఖులు వారణాసి మార్కు, మత్తయ్య, దావీదు, తిరుపతి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్య ఫలితమే వంద పడకల హాస్పిటల్ అసంపూర్తి నిర్మాణం.....




**చౌటుప్పల్ నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్య ఫలితమే వంద పడకల హాస్పిటల్ అసంపూర్తిగా నిలిచిపోయిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఆరోపించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అసంపూర్తిగా నిలిచిపోయిన హాస్పిటల్ ను ఆయన డివైఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన వంద పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. వంద పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు చౌటుప్పల్ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందెందుకు దోహదపడుతుందని అన్నారు. వెంటనే అసంపూర్తిగా నిలిచిపోయిన వంద పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకువచ్చి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల యువసేన నాయకులు....



**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సోమరాజు గూడెం కాలనీకి చెందిన దర్శనం సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం నాడు బీర్ల యువసేన నాయకుల ద్వారా సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీర్ల యువసేన నాయకులు పర్రె రమేష్, కర్రె అజయ్, అందె అఖిల్, సీనియర్ నాయకులు వానరాశి మార్క్, మోతే వెంకటేష్, బీబీనగర్ మహేందర్, గ్యార తరుణ్, దర్శనం నరేష్, ఎల్లమ్మ, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# అటవీ అమరవీరులకు నివాళులు అర్పించిన అటవీ సిబ్బంది.



**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం వారి ఆదేశాలతో స్థానిక అటవీ రేంజ్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి అటవీ క్షేత్రాధికారి ఏ. ప్రసన్న జ్యోతి , గంజివారి పల్లి ఎర్రగొండపాలెం రేంజ్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసన్న జ్యోతి మాట్లాడుతూ విధి నిర్వహణలో, అడవులు వన్యప్రాణుల సంరక్షణలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపినారు. మార్కాపురం డివిజన్ లో అమరులైన వారి గురించి వారి యొక్క ప్రాణ త్యాగాల గురించి ప్రశ%శీ%సించినారు. అమరవీరుల ఆత్మ శాంతి కోసం కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించినారు. హాజరైన పలువురు సిబ్బంది కూడా అటవీ అమరవీరుల త్యాగాల గురించి గతంలో వారితో కలిసి పనిచేసినప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమం చివరిలో అటవీ అమరుడైన ఎల్. రాజారావు ధర్మపత్ని . అనంత లక్ష్మమ్మను రేంజర్ మరియు సిబ్బంది దుసశాలువాతో సత్కరించి ఆమెకు ఎల్లప్పుడూ డిపార్ట్మెంట్ తోడుగా ఉంటుందని ఎలాంటి సహాయ సహకారమైన అందిస్థామని భరోసా ఇచ్చినారు. చివరిగా సిబ్బంది అందరూ అమర వీరులకు జోహార్లు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

# ఎలుగుబంటి వారి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, నవంబర్ 10(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు లో ఎలుగుబంటి బూరయ్య గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. .ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ,చల్లా భూషణం,కోనసీమ శివ,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకుఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక భూమి ఇవ్వండి

వచ్చే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయండి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్



**రాజమహేంద్రవరం ,నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇళ్ల స్థలాల లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఆవరోడ్లోని మేకల కబేలా వద్ద ఉన్న స్థలాన్ని మున్సిపల్ కార్మికులకు కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎవరైతే విధి నిర్వహణలో చనిపోయారో వారందరికీ వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు 60 సంవత్సరాలు నిండినకార్మికులకు వారి వారసులకు వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు వచ్చే గోదావరి పుష్కరాలకు నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు కమిషనర్ కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# చెర్లోపాలెంలో మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర



**నాతవరం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సోమవారం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళ ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు అనే ప్రత్యేక యాప్ తీసుకువచ్చిందన్నారు. ఇప్పటి వరకు బ్యాంకులకు చెల్లింపులు చేస్తున్న సభ్యుల పేరిట అక్రమంగా రుణాలు పొందటం తదితర అవకతవకలు జరుగుతున్నాయని, ఇకపై అలాంటి మోసాలకు చెక్ పెట్టేలా యాప్ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇంటికో మహిళ పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బ్యాంక్ లింకేజీ, ముద్ర రుణాలు, పీఎం సూర్యఘర్, డిజిలక్ష్మి, పీఎం స్వయం నిధి, పీఎంఈజీపీ తదితర కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాలన్ని మహిళలకు భారీగా లబ్ధిచేకూరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీ తల్లిబాబు, వీఓఏ పాల్గొన్నారు.

# తోకపల్లి లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ



**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు పాలిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపుతో సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి ఆధ్వర్యంలో తోకపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ (రచ్చబండ) కార్యక్రమాన్ని నిర్వహించి,గడప గడప వద్దకి వెళ్లి ప్రజాభిప్రాయంతో సంతకాలు సేకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఈనెల 12న సిపిఐ పార్టీ కార్యవర్గం, సమితి సమావేశం

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు



**కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 12న భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ, మరియు సమితి సమావేశం కొమ్మిక పంచాయతీ కర్ణిక పాలెం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలు సూరిబాబు మాట్లాడుతూ సిపిఐ పార్టీ చేపట్టే ఉద్యమాలు ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న సమితి కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు

# జగ్గంపేట కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, జగ్గంపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్,జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘంఅధ్యక్షులుమొరుకుర్తిరాజుమాట్లాడుతూ జగ్గంపేట గ్రామ పెద్దలు, ప్రజలు సహకారంతో కోనేటి వద్ద కోరిన కోర్కెలు సిద్ధించే అమ్మవారు నూకాల అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం ముహూర్తం ఖరారు చేయడంతో గ్రామ పెద్దలు చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, బీసీ నేత పీలా మహేష్, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు వైభోగల శ్రీనివాస్ యాదవ్, నల మాటి ఆనంద్, వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్ , బాలు రెడ్డి, పురం శెట్టి వీరబాబు, చేలికాని హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 11-11-2025

## తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....



**హైదరాబాద్ నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు అందెశ్రీ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేశారు. ఆయన మరణం సాహితీ లోకానికే కాకుండా వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి, ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపజేసిన గొప్ప కలం యోధులు అందెశ్రీ అని కొనియాడారు. నిత్యం పేద ప్రజల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన జయ జయహే తెలంగాణ జనని జయకేతనం గేయంగా నిత్యం ప్రజలకు హృదయాలలో నిలిచి ఉంటారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.....

## ప్రజల ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదం

- అక్రమంగా గ్రావెల్ తోలే ట్రాక్టర్ హెవీ కరెంట్ పోల్ ను గుద్ది బోల్తా పడి ట్రాన్స్ఫారం దగ్ధం
- అక్రమ తోలకాలపై ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా చలనం లేనట్టుగా వ్యవహరిస్తున్న మండల అధికారులు
- అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్టు గుసగుసలు
- ఏ అధికారి పట్టించుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యమేమిటి అంటున్న గ్రామ ప్రజలు
- అసలు బూర్గంపాడు మండలంలో అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటూ విపరీతమైన విమర్శలు కురిపిస్తున్న స్థానిక ప్రజలు



**సారపాక, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల భాస్కర్ నగర్ నుంచి గాంధీనగర్ కు అక్రమ గ్రావెల్ జరుగుతుందని గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్నటువంటి కథనాలకు ఏ అధికారి పట్టించుకోకపోవడం వల్ల గ్రామ ప్రజలు అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు చెల్లించుకుంటూ తోలుకుంటున్నట్టు పలు విమర్శలు ఓ ట్రాక్టర్ ట్రాన్స్ఫార్ పై బోల్తాపడటం జరిగినదని ఏ అధికారి పట్టించుకోక పోవటం వలనే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని అంటున్న ప్రజలు. ట్రాక్టర్ బోల్తా పడిన సమయంలో అక్కడ ప్రజలు పక్కన కంపెనీలో పనిచేస్తున్న వర్కర్లు ఉన్నారు. జరగరానిది జరిగితే ఏంటి పరిస్థితి అంటూ వాపోతున్న స్థానికులు. అక్రమంగా గ్రావెల్ తోలకాలు జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా వచ్చి రాని డ్రైవింగ్ తో ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ గ్రావెల్ తోలే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు.

## ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్....



**భువనగిరి నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు తక్షణమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన రెవిన్యూ అదన కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదన కలెక్టర్ భాస్కర్ రావులతో కలిసి జిల్లా నలుమూలల నుండి హాజరైన ప్రజల నుండి 50 వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి అందిన వినతి పత్రాలను సంబంధిత శాఖల అధికారులకు పంపామని, వాటిని త్వరలోనే పరిష్కారం మార్గం అందుతుందని అన్నారు....

## ఘనంగా ప్రారంభం అయిన మహా ప్రదక్షణ





**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ ప్రాచీన క్షేత్రం అయిన చండికాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నాడు నిర్వహించిన మొదటి మహా ప్రదక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయింది. గ్రామం తో పాటు సమీపంలోని శివ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహా ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి మహా ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## నేలరాలిన తెలంగాణ సాహితీ శిఖరం

- ప్రజా గాయకుడు - బొబ్బాల నాగేశ్వరావు



**అశ్వాపురం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అందెశ్రీ మృతికి సంతాపంగా గొల్లగూడెం గ్రామం లో అశ్వాపురం ప్రజా గాయకుడు బొబ్బల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ప్రజా కవి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో బొబ్బల నాగేశ్వరావు మాట్లాడుతూ... ప్రజా గాయకుడు అందెశ్రీ పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు అని,తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారు. ఉద్యమ పాటలతో అందెశ్రీకి ప్రత్యేక గుర్తింపు లభించింది. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించిన విషయం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 'జయ జయహే తెలంగాణ' గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచింది అని అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బొబ్బల ఈ కార్యక్రమంలో బొబ్బాల నాగేశ్వరరావు,పొడియం అనిల్,భూతం వెంకన్న,బొబ్బాల వీరన్న,బొక్సిం రవి,బొబ్బాల క్రిష్ణ,తోట చిన్న సత్యనారాయణ,కమ్మాల యాకన్న,బొబ్బాల సీతారాములు,బారి రామక్రిష్ణ,మర్రి నాగారాజు,బొబ్బాల సాయి, వీరబోయిన మల్లయ్య

## బూర్గంపాడు గ్రామ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు శుభవార్త ..!




**బూర్గంపాడు, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్థోపెడిక్ వైద్య సేవలకు మరియు లాప్రోస్కోపిక్ సర్జరీలకు సరికొత్త చిరునామా భద్రాచలం నేతాజీ హాస్పిటల్. ఈ నెల 11 వ తేదీ అనగా మంగళవారం నాడు బూర్గంపాడు మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ ఉచిత వైద్య శిబిరం లో షుగర్ పరీక్ష ఉచితం. అలాగే ఉచితంగా మందులు ఇవ్వబడును. ఈ క్యాంపుకు వచ్చిన వారికి నెల రోజుల పాటు మా నేతాజీ హాస్పిటల్ లో ఓ పి ఉచితం. ఈ ఉచిత శిబిరంలో ల్యాప్రోస్కోపిక్ మరియు సర్జికల్ లో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్ శ్రీనివాసరావు గద్దం ఎంబిబిఎస్ డి.ఎన్.బి సర్జరీ, యం. ఆర్. సి. ఎస్ లండన్, లాప్రోస్కోపిక్ సర్జన్,వైద్య సేవలు అందించనున్నారు. ఈ క్యాంపులో వచ్చిన వారికి స్పెషల్ ఆఫర్స్ లాప్రోస్కోపిక్ ,కోతలేని ట్యూబెక్టమీ చిన్న ఆపరేషన్ కేవలం 15 వేల రూపాయలకే చేయబడును. పైల్స్, ఫిషర్ లేజర్ సర్జరీలు అర్హులైన పేషెంట్స్ కి కేవలం 30 వేలకు మాత్రమే చేయబడును. ఈ శిబిరంలో గర్భసంచి గడ్డలకి ,అండాశయంలో నీటి బుడగలు, పెద్ద ఆపరేషన్ కి,24 గంటల నొప్పి,కిడ్నీలో రాళ్ళు, హెర్నియా,గ్యాస్ తదితర సంబంధిత సమస్యలక వైద్యం చేయబడును. మా హాస్పిటల్ నందు 24 గంటలు ఆర్థోపెడిక్ ఎమర్జెన్సీ కేసులకు వైద్యం అందజేయడంతో పాటు లాప్రోస్కోపిక్ సంబంధించిన అన్ని సర్జరీలు చేయబడును. అదేవిధంగా మా హాస్పిటల్ నందు ప్రతి రోజు ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ హేమంత్ కాకర్ల యం.ఎస్ ఆర్థో మరియు చర్మవ్యాధుల వైద్య నిపుణులు గడల గమన ఎంబీబీఎస్ డిడివిఎల్ అందుబాటులో ఉంటారు. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ - 8866 95 44 66.

## గొర్రెల, మేకల నటల నివారణ మందులను వెంటనే పంపిణీ చేయాలి



జిఎంపిఎస్ డిమాండ్....

**భువనగిరి నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** జిల్లా వ్యాప్తంగా గొర్రెలు, మేకల ఆరోగ్యం కోసం వెంటనే నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో గొర్రెల, మేకల నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల పశు వైద్య అధికారి డాక్టర్ ప్రతిషాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, మండల వ్యాప్తంగా అనేకమంది గొర్రెల, మేకల పెంపకం పై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. గత మూడు సంవత్సరాల నుండి గొర్రెల, మేకల నటల నివారణ మందులను ప్రభుత్వం సరఫరా చేయకపోవడం వలన అనేక జీవాలు రోగాల బర్నపడి మరణించాయని గుర్తు చేశారు. గొర్రెల, మేకల మరణం ద్వారా వృత్తిదారులు లక్షలాది రూపాయలు నష్టపోయి, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చదువుకున్న యువతి, యువకులకు సరైన ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో, సేద్యం చేసుకుని జీవించడానికి భూములు లేక పోవడంతో అనేకమంది గొర్రెల, మేకల పెంపకంపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని వివరించారు. వృత్తిదారులకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోకుండా పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. జీవాలు సొల్లు రోగాలకు, పుర్రు రోగాలకు గురైనప్పుడు సరైన సమయంలో మందులు ఇవ్వకపోవడంతో మరణిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కాలు కుంటి వ్యాధి కూడా పెద్ద ఎత్తున వస్తుందని తెలిపారు. ప్రభుత్వం గ్రామ గ్రామాన పశు వైద్యాధికారితో క్యాంపులు నిర్వహించి, రోగాలు రాకుండా సరైన మందులను అందించి, గొర్రెల, మేకల పెంపకందారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకుంటే జిఎంపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్యపురం బాల నరసింహ, జిల్లా నాయకులు మన్నా బోయిన రాజలింగం, వడ్డే రమేష్, ఎర్రబోయిన కిష్టయ్య, నాయిని బాలయ్య, మెడబోయిన యాదగిరి, మచ్చ రాజు, మేకల నరసింహ, మల్లెబోయిన ఐలయ్య, మచ్చ శ్రీశైలం, మేకల శ్రీశైలం, ఐలయ్య, అవిశెట్టి రాగిరి, మేకల సతీష్, కొత్త నరసింహ, గుండెబోయిన వెంకటేష్, మేకల బాబు, నరేష్, ముద్దం కొమురయ్య, వడ్డే రమేష్, పాండు, సురేష్, తదితరులు పాల్గొన్నారు....

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

ఏఐటియుసి డిమాండ్....



**భువనగిరి నవంబర్ 10.(అఖండభూమి న్యూస్):** మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గం లో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. కనీస వేతనాలు చెల్లించకుండా మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని ధ్వజమెత్తారు. నేటి ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కొడంగల్ లో నవంబర్ 14న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. అక్షయపాత్రకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి కలెక్టర్కు వినపత్రం అందజేశారు. రాష్ట్రంలో 54,200 మంది వంట కార్మికుగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వలన మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనాన్ని అందించాలని చెప్పిన, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పుట్టలు కొట్టే విధంగా ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడానికి ప్రయత్నం చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఏఐటిసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. నవంబర్ 24 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, లాంటి చట్టబద్ధహక్కులు కల్పించి, పదివేల రూపాయల కనీస వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5 లోపు వేతనాలు ఇచ్చే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, జ్ఞాన భోజనం పథకం కార్మిక సంఘం అధ్యక్షులు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు శ్యామ్, పారిజాత, శ్వేత, పుష్ప, పూర్ణిమ, రమ, వరలక్ష్మి, వర్మ, రూప, లక్ష్మి, కౌసల్య, సంతోష, తదితరులు పాల్గొన్నారు....

## వెంచర్ల పేరుతో పడవ పెట్టిన వందలాది ఎకరాల భూములను పేదలకు పంచాలి



పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదార్ పాపా పుస్తకాలు పంపిణీ చేయాలి....

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్ డిమాండ్....

**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** వెంచర్ల పేరుతో వందలాది ఎకరాల భూములను పడవ పెట్టారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పడవబెట్టిన వందలాది ఎకరాల భూములను పేదలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా పేదలందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు కేటాయించి, పంటల కోసం రుణాలను అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో పంటలు పండుతున్న పచ్చడి పొలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు చేసి, కడీలు పాతి, భూములను పడవ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పంటలు పండకపోవడంతో ఉపాధి దొరకక, వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వెంచర్లలో ఇండ్ల నిర్మాణం చేయాలి, లేకుంటే ఆ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం పంటలు పండే భూములను పడవ పెట్టడం, ఆహార ధాన్యాలు పండకుండా చేయడం చట్టరీత్యా నేరం అని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి, ఆ భూములను పేదలకు పంచకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూములను స్వాధీనం చేసుకొని, పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. గత 50, 60 సంవత్సరాలుగా మండలంలో, జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టా సర్టిఫికెట్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 16 నుండి గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి, వచ్చిన సమస్యలపై ప్రజలను, వ్యవసాయ కూలీలను సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కేతవత్ లక్ష్మి, మండల నాయకులు గ్యార అందాలు, అశోక్, భాస్కర్, పుట్టల రత్నం, మద్దేబోయిన ఉప్పలయ్య, మడిపల్లి ఉప్పలయ్య, ఎలగందుల రాములు, తదితరులు పాల్గొన్నారు....

## పెండింగ్ లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్గ్రేషియా 13 కోట్లను వెంటనే విడుదల చేయాలి

గీత పనివారల సంఘం డిమాండ్....



**భువనగిరి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గీత కార్మికులకు పెండింగ్లో ఉన్న 13 కోట్ల రూపాయల ఎక్స్రేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు గీతాపనివారల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవనాధారమైన కులవృత్తులలో కళ్ళు వృత్తి అతి ప్రాచీనమైనదని గుర్తు చేశారు. ఒక ప్రధానమైన వృత్తిగా గీత వృత్తి కొనసాగుతూ పేద వెనకబడిన వర్గాలకు చెందిన లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుందని చెప్పారు. ప్రకృతి పానీయాన్ని ప్రజలకు అందిస్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటున్న గీత కార్మికుల హక్కుల కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం గీతా పనివారాల సంఘాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ప్రముఖ పాత్రను పోషించిన గీత పనివార్ల సంఘం రాష్ట్రంలో ప్రమాదవశాత్తు తాటిచెర్ల పై నుండి పడి మరణించిన, అంగవైకల్యం చెందిన గీత కార్మికుకు ఎక్స్గ్రేషియా విధానాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. గీత కార్మికులకు ఇవ్వాల్సిన 11 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేసి గీత వృత్తిలో మరణించిన, అంగవైకల్యం చెందిన కుటుంబాలకు తక్షణమే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. %జూ% గీతా వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియాను ఐదు నుండి పది లక్షలకు పెంచి, తాత్కాలిక గాయాలైన వారికి రెండు లక్షల సహాయం అందించి, మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి, సివిల్స్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక, అశ్వత వై వికలాంగుల నిర్ధారణ ధ్రువీకరణ పద్ధతులను పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని టిఎఫ్టి సహకార సంఘాలలో చెట్లు గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచాలను అందించి, జీత వృత్తి అభివృద్ధి కోసం గీతా కార్మిక సంఘం ప్రతినిధులతో ప్రభుత్వ అధికార స్థాయితో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కోరారు. కల్లుగీత సహకార సంఘాలు టిఎఫ్టిలకు శాశ్వత లైసెన్సులు, అర్హులైన అందరికీ గుర్తింపు కార్డులు, వృత్తి పరికరాలు, ద్విచక్ర వాహనాలు, దుకాణాల ఏర్పాటు కోసం గ్రామాలలో 100 చదరపు గజాలు, పట్టణాలలో 2000 చదరపు గజాల స్థలాలను కేటాయించి తగిన ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వన పెంపకం కోసం 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాలకు పెంచి ప్రభుత్వ భూమిని సొసైటీలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, గీతా పనివాళ్ల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోద శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఐ డి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్, నాయకులు పుట్టా రమేష్, అన్నపు వెంకట్, ఘనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పందుల యాదగిరి, ఎర్ర రమేష్, బత్తిని నరేష్, బాలగోని సత్యనారాయణ, బోలగాని లక్ష్మీనారాయణ, సీసా కృష్ణ, గాజుల బాలరాజు, నేతి కృష్ణయ్య, విరమల్ల యాదయ్య, పులిపలుపుల మల్లేష్, జక్కర్ల వెంకటేష్, జిల్లా వెంకటయ్య, భీమవరం నరసింహ, బత్తిని శ్రీనివాస్, గుండు వెంకటేష్, బోలగాని జహంగీర్, తాళ్లపల్లి వెంకటయ్య, పల్లె వెంకన్న, సుధగాని వెంకన్న, దుర్గాపతి, నరసింహ, గోపగాని రాజు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

మంగళవారం 11-11-2025

# సెంట్రల్ లైటింగ్ వెంటనే రిపేర్ చేసి పట్టణానికి ఇవ్వాలి

కలెక్టర్ కు మెమోరాండం,..

మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ వార్నింగ్.

మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి..

కాంట్రాక్టర్ ను మార్చాలి..

సిపిఎం పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక ( పాత 24వ వార్డు) మాట్లాడుతూ. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కామారెడ్డి పట్టణం మెయిన్ రోడ్డు మొత్తం కూడా చీకట్లో మగ్గుతుందని మాజీ కౌన్సిలర్ రేణుక సోమవారం అన్నారు. హౌసింగ్ బోర్డ్, జి ఆర్ కాలనీ, కౌండిన్య కాలనీ, లక్ష్మీ నగర్, బృందావన్ కాలనీ, వికాస్ నగర్, ఆర్.బి నగర్ లతో పాటు కామారెడ్డి పట్టణంలోని నరసన్నపల్లి ఎంట్రన్స్ నుండి టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం బందు అయి 8 నెలలు దాటిపోతున్నదనీ మెయిన్ రోడ్డు మొత్తం చిమ్మ చీకటి లో మగ్గిపోతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ కి ప్రజావాణిలో మెమొరండం అందించారు. కలెక్టర్ స్పందించి కమిషనర్ ని రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. గత 8 నెలలుగా సెంట్రల్ లైటింగ్ సిస్టం బంద్ ఉందనేది కామారెడ్డి ప్రజలందరికీ తెలుసని ప్రధానంగా మహిళలు విద్యార్థినులు పిల్లలతో పాటు అందరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కానీ వరద వచ్చిన నాటి నుండే సెంట్రల్ లైటింగ్ సమస్య వచ్చిందని చెప్పడం లో కమిషనర్ అబద్దాల తనం కనిపిస్తుందని అన్నారు. పండగలు అన్నీ కూడా చీకట్లోనే చేసుకోవాల్సిన దుర్గతిని కామారెడ్డి పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు పట్టించారని అన్నారు. కాలనీలో కూడా వీధిలైట్లు సమస్యతో దొంగల బాధ పెరిగిందని అట్లాగే పాములు విష జంతువులు తిరుగుతున్నాయని ప్రజలు వాటి బారిన పడుతున్నారని అన్నారు. వెంటనే కాంట్రాక్టర్ మార్చి సెంట్రల్ లైటింగ్ సిస్టం ను సరిచేయాలని లేకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు మోహన్ పటేల్, దశరథ్, సత్యం ,,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి





గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేటలో జరిగే గీతా కార్మిక శంకరావాన్ని జయప్రదం చేయండి....

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పిలుపు....

**జనగామ నవంబర్ 10.(అఖండభూమి న్యూస్):** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు జనగామ జిల్లా తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం మూడవ మహాసభలను పట్టణ కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నామాల శంకరయ్య నగర్ లో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గీతా కార్మిక ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి, ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు కల్లుగీతా కార్మికుల పరిస్థితులు ఆర్థికంగా దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్టు బ్రాండ్ షాపులు, లిక్కర్ మాఫియా వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని చెప్పారు. అతి ప్రమాదకరమైన కల్లు వృత్తిని చేస్తూ, తాటి చెట్ల మీద కెళ్ళిపడి గాయాల పాలై, మరణించిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్రేషియా సుమారు 13 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా బాధితులకు ఎక్స్రేషియా రావడంలేదని గుర్తు చేశారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన గీతాకానుక కోసం నయా పైసా కేటాయించకపోవడం వలన జీతా కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎక్స్రేషియా ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికుల పెన్షన్ను 4వేలకు పెంచుతామని, కల్లు గీతా వృత్తి ఆధునికరణ చర్యలు చేపట్టి, బెల్టు షాపులు నివారిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బ్రాందీ షాపుల టెండర్లలో 25% గౌడ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి, అమలు చేయకుండా ఇటీవల జరిగిన టెండర్లలో 15 శాతం ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. షాపులలో టెండర్ల వ్యక్తులకు రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా గ్రామీణ గీత కార్మికులకు ఏమి ఉపయోగం లేదని, అందుకోసం సొసైటీలకు రిజర్వేషన్లు కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పరిష్కారం దిశగా ఆలోచించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలకోసం కాకుండా హక్కులను సాధించుకునేందుకు గీతా కార్మికులు సంఘటితమై తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. పోరాటాల పూర్తిగడ్డ సూర్యాపేటలో నవంబర్ 28 నుండి 30 వరకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంగం రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 28న వేలాది మంది గీతా కార్మికులతో గీతన్న శంకరావం నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమాలకు జనగామ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి కల్లుగీత కార్మికులు పెద్ద సంఖ్యల తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జిల్లా కార్యదర్శి బాలిన వెంకటయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య, జిల్లా నాయకులు కంకటి రాజయ్య, పరిధుల భాస్కర్, వడ్లకొండ వెంకటేష్, యాదండ్ల పరుశురాములు, జొన్నగోని శ్రీనివాస్, బసవ మహేందర్, భైరగొని బలరాములు, బండపల్లి శంకరయ్య, మార్క ఉపేందర్, తాళ్లపల్లి అశోక్, భైరబోని వెంకటయ్య, మూల కిరణ్, గోపగోని సుదర్శన్, కుర్ర రాజు, నామాల యాదగిరి, సతీష్, మాచర్ల రఘురాం, ఘనగాని రమేష్, మాచర్ల ప్రవీణ్, బండి కొండయ్య, బాల్నే రాజయ్య, కమ్మగాని పరశురాములు, బాల్నే బిక్షపతి, బుర్ర ఆంజనేయులు, సిద్దయ్య, గోపగోని యాదయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు....

## సదరం ధ్రువీకరణ పత్రాలు అందుచేత.....





**బొమ్మలరామారం నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేని పల్లి గ్రామానికి చెందిన కంటిచూపులోకం వల్ల ఇబ్బందులు పడుతున్న పసునూరి గణేష్, ఆలకుంట్ల రాములు, బుజ్జ కొమురయ్య లకు మీసేవ ద్వారా దరఖాస్తు చేయించి, స్లాట్ బుక్ చేసి, సదరం క్యాంపు ద్వారా భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ల ద్వారా 40 శాతం జీవిత కాలం కంటిచూపు లోపం వికలాంగుడిగా సదరం ధ్రువీకరణ పత్రాలను తాజా మాజీ సర్పంచ్ బట్కూరి బీరప్ప చొరవ ద్వారా ఇప్పించడం జరిగిందని బాధితులు తెలిపారు. తాజా మాజీ సర్పంచ్ కృషిని పలువురు కొనియాడారు....

## బిజెపి అభ్యర్థి గెలుపు కోసం చివరి రోజు వరకు ప్రచారం నిర్వహించాం...

బిజెపి రాష్ట్ర నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ..





**రంగారెడ్డి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం చివరి రోజు వరకు ప్రచారాలు ముమ్మరంగా కొనసాగించామని షేక్ పేట్ నాలాలో బిజెపి రాష్ట్ర నాయకులు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ సంయుక్తంగా తెలిపారు. గత నెల రోజుల నుండి బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఇల్లు తిరిగి స్టిక్కర్ వేయించి అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేశామన్నారు. ప్రస్తుతం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంటే ముందంజలో ఉన్నారని పబ్లిక్ టాక్ వినిపించిందన్నారు. జూబ్లీహిల్స్ లో టిఆర్ఎస్ మాట ఎవరు ఎత్తడం లేదని వారు ఎద్దేవా చేశారు. షేక్పేట నాలాలో ఏది ఏమైనా నేడు జరిగే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు

## ప్రభుత్వ హాస్పిటల్ లో ఇంజక్షన్లు వేయరాని డాక్టర్లు

ప్రజల ఇబ్బందులు....




**జనగామ నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న డాక్టర్లకు కుక్క కాటుకు వ్యాక్సిన్ వేయరాదట. పాలకుర్తికి చెందిన నాలి గౌతమ్ (6) అనే బాలుడిని కుక్క కాటు వేయడంతో తల్లిదండ్రులు శనివారం జనగామ ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకువచ్చారు. హాస్పిటల్లో వ్యాక్సిన్ ఉన్న అది ఇవ్వడం రాదంటూ డాక్టర్లు వరంగల్ ఎంజీఎం కు రిఫర్ చేశారట. దీంతో బాధితులు అర్ధరాత్రి ఒకటి తర్వాత ఎంజీఎం హాస్పిటల్ కు వెళ్లి బాబుకు వ్యాక్సిన్ వేయించారు. డాక్టర్ల నిర్వాహకంపై పలువురు విమర్శలు సంధించారు.....

## ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం తగదు.!

బిసి సేన నాయకురాలు జయశ్రీ విమర్శలు సరికావు

నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత ఆగ్రహం.!



**రంగారెడ్డి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీసీ నాయకులు,ఎమ్మెల్యే శంకర్ అన్న పై విమర్శలు చేయడం బీసీలను కించపరచడమే అని అన్నారు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత...చౌదరి గూడ బీసీ సేన మహిళా అధ్యక్షులు ఎమ్మెల్యే శంకర్ అన్న పై చేసిన విమర్శలపై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం ఏర్పాటు చేసిన బిసి సేన అంటే మాతో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎంతో గౌరవం ఉందని అలాంటి సంఘంలో ఉంటూన్న కొందరు బీసీ బిడ్డగా ఎదుగుతున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను చూసి ఓర్వలేక నిందారోపణలు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి నిది కాదని గుర్తించాలని సూచించారు.ఒకరకంగా బీసీలను కించపరచడమే అని ఆగ్రహం చెందారు..బీసీ ఎమ్మెల్యేపై నిందారోపణలు చేయడం బిసి సేన నాయకులకు తగునా? అని ఆమె ప్రశ్నించారు.మరోసారి ఇలాంటి విమర్శలు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు...

# సమయపాలన పాటించని యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వైద్యులు నిద్రమత్తులో ఎ.డి మరియు డి.డి





**యానం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యానాం ప్రాంతంలో ప్రభుత్వ అధికారులు సమయానికి విధులకు హాజరుకావాల్సి ఉన్నప్పటికీ, ఇష్టానుసారంగా ఆలస్యంగా హాజరవుతున్నారని పర్యావరణ పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ అనిత తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఉదయం సమయాల్లో వైద్యులు,సిబ్బంది చాలా వరకు హాజరు కాకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆసుపత్రిలోని పలు విభాగాల్లో కుర్చీలు ఖాళీగా ఉండటం వల్ల చికిత్సకోసం వచ్చిన రోగులు గుమ్మాల వద్ద కూర్చోలేక నిలబడి వేచి ఉండాల్సి వస్తోందని అనిత తెలిపారు.. పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు సమయానికి రాకపోవడం సిగ్గుచేటని, ఆసుపత్రిలో ఇప్పటికే సీ.సీ.టీవీలు ఉన్నాయని ఉదయం సమయాల్లో రికార్డులు పరిశీలిస్తే నిజం బయటపడుతుందని అనిత తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలిస్తే చర్యలు తీసుకోమని గవర్నర్ కి పిర్యాదు చేస్తామని అనిత హెచ్చరించారు. ఇక మరోవైపు, కమలా నెహ్రూ బాలికల పాఠశాల భవనం పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోందని భవనం బయట స్లాబ్ కూలిపోవడానికి దగ్గరగా ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనిత ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న చిన్న పిల్లలు చదువుకుంటున్న పాఠశాలయని, పాఠశాల భవనం బయట పెచ్చులు ఊడిపోయి రేపో మాపో పడిపోయే స్థితిలో ఉన్నప్పటికీ, యానాం పిడబ్ల్యూడీ అధికారులు కేవలం కొన్ని కర్రలు నిలబెట్టి వెళ్లిపోయారని ఆమె విమర్శించారు. ఇంతపెద్ద శాఖ దగ్గర కూడా స్లాబ్ కూలిపోకుండా రక్షించడానికి కర్రలే ఆధారం కావడం దౌర్భాగ్యమని,పిల్లల ప్రాణాలకు విలువలేదా రక్షణ లేదా? అని అనిత శ్రీ తెలిపారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కు యానాం ప్రజల తరపున,పిల్లల తల్లిదండ్రుల తరపున త్వరలో వినతిపత్రం ద్వారా కోరనున్నట్లు అనితశ్రీ తెలిపారు.

## కవి, రచయిత, అందెశ్రీ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**పి వై ఎల్ .....**



**ఆలేరు నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ప్రజాకవి, ప్రముఖ రచయిత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారధి అందెశ్రీ గత కొంతకాలంగా అస్వస్థతకు గురై సోమవారం నాడు ఉదయం గుండెపోటుతో కుప్పకూలి మరణించడం బాధాకరమని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన అఖండ భూమిని న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అందెశ్రీ తన పాటను, ఆటను తెలంగాణ వ్యాప్తంగా ప్రదర్శిస్తూ ఉద్యమాన్ని ఉద్రూతలూగించిన ప్రజా ఉద్యమ కళాకారులు, సామాజిక ఉద్యమ నాయకులు అందెశ్రీ అని కొనియాడారు. అనేక గొప్ప గొప్ప కళా గానాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని అన్నారు. సమాజంలో అసమానతలు, పాలకవర్గాల దోపిడీ విధానాలను కలలు, కళాకారులు దోపిడి పాలకుల తొత్తులుగా మారుతున్న క్రమంలో కలలు ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం, సామాజిక మార్పు కోసం ప్రతిబింబించాలని కోరుకున్న గొప్ప సామాజిక నాయకులు అందెశ్రీ అని అన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచిపోయే అంతటి గొప్ప రచనలు అందించిన రచయిత అందెశ్రీ కళ నైపుణ్యాన్ని కొనియాడారు, మనుషులలో మానవత్వం మంట కలిసి పోయే విధానాలను రచన రూపంలో చాటిచెప్పిన మహా రచయిత, కవి, కళాకారుడు, గాయకుడు అర్ధశ్రీ మరణం సాహితి లోకానికి, సమాజానికి తీరని లోటు అని అన్నారు. అందెశ్రీ మరణానికి జోహార్లు అర్పిస్తూ, అందెశ్రీ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు....

## అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు

డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి....



**యాదగిరిగుట్ట నవంబర్ 10. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో అందెశ్రీ మరణ వార్త విన్న ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ అందెశ్రీ అకాల మరణం తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్ర నష్టం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని ఆయన రచించి చిరస్థాయిలో నిలిచిపోయారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన రచించిన అనేకగేయాలు రాష్ట్ర ప్రజలు, యువతను ఊరుతలూగించాయని గుర్తు చేశారు. ప్రముఖంగా జనజాతరలో మనగీతం జయకేతనమై ఎగురాలి అంటూ అందెశ్రీ రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజలను మేల్కొలిపి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిందని తెలిపారు. రచనల రూపంలో రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. తమ చిన్న కూతురు హర్షిత నిశ్చితార్థం మే నెలలో జరిగిందని, ఈ వేడుకలో ఆయన పాల్గొని తమతో రెండు గంటలపాటు గడిపాడని గుర్తు చేశారు. గత 7వ తేదీన జరిగిన చిన్న కూతురు వివాహ వేడుకలో పాల్గొని పెళ్లి మండపంలో గంట సేపు నిలబడి, మా కూతురు, అల్లుడిని ఆశీర్వదించాడని చెప్పారు. తనను సైతం తమ్ముడు అని సంబోధించడం చాలా సంతోషం ఉన్న, ఆయన ఇంత తొందరగా తుదిశ్వాశ విడిచాడని తెలిసి, మనస్సుకు బాదగా ఉందని అన్నారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అందెశ్రీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా నిలువాలని కోరారు...

## గోడౌన్లకు తరలిస్తారా-సీజ్ చేయమంటారా

-జనవాసంలో ఉన్న బాణసంచా దుకాణాలకు నోటీసులు జారీ..

-అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేశారని..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని గోల్ బంగ్లా ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా జనవాసంలో ఉన్న బాణసంచా దుకాణాలను వెంటనే గోడౌన్లకు తరలించాలని మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. జన వాసాల మధ్యలో క్రాకర్ దుకాణాలను అనుమతులు లేకుండా నిర్వహించడం మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. జనవాసాల మధ్య ఉండడంతో ప్రజలకు అసౌకర్యం కలిగి, ఆస్తి ముప్పు వాటిల్లి ప్రాణహాని జరిగే అవకాశం ఉందని, పేలుడు పదార్థాల చట్టం 1884 నిబంధన ప్రకారం నోటీసులు జారీ చేశామన్నారు. జిల్లా కలెక్టర్, పోలీసు శాఖ, అగ్ని మాపక శాఖ అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయడం నేరమన్నారు. దుకాణాల్లో ఉన్న సరుకులు వెంటనే గోడౌన్లకు తరలించాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేస్తామన్నారు.

## ఉత్తములకు సన్మానం

-క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కేసరి, ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు ఖాందేష్ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి అల్జాపూర్ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరి సాత్ పుతె శ్రీనివాస్, ప్రాంతీయ సైనిక సంక్షేమ జిల్లా అధికారి దొండి రవీందర్ కు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ కు చెందిన శ్రీనివాస్ రెండుసార్లు రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికైనందుకు అభినందించారు. సైనిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా నియామకమైన రవీందర్ జిల్లా స్థాయి అధికారిగా బాధ్యతలు స్వీకరించినందున హర్షం వ్యక్తం చేశారు. క్షత్రియ సమాజ్ కు చెందిన ఇద్దరు తమ తమ వృత్తిలో సమర్థవంతంగా పనిచేసే పేరు సంపాదించారన్నారు. రాబోయే రోజులలో మరింత పేరు ప్రత్యర్థులు సంపాదించాలని ఆకాంక్షించారు. క్షేత్ర సమాజ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాత్ పుతె శ్రీనివాస్, సభ్యులు కాందేశ్ గంగామోహన్, బొబిడే గంగామోహన్, గుజరాతి రాందాస్, గటడి రమేష్, గుజరాతి ప్రకాష్, బారడ్ శశి నారాయణ, కాందేశ్ సురేష్, గుజరాతి రూపేష్, బచ్చే వాల్ వేణు, దమాంకర్ జగన్ మోహన్, గటడి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఇంటర్నేషనల్ సైన్స్ డే కార్యక్రమం.!

రకాల నమూనాలను ప్రదర్శించి,ఆకట్టుకున్న విద్యార్థులు!





**రంగారెడ్డి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఇంటర్నేషనల్ సైన్స్ డే సందర్భంగా టిఎల్ఎం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ ప్రైవేటు పాఠశాలల పాల్గొన్నాయి.పాఠశాలలో సైన్స్ ఫెయిర్ గణిత నమూనాలను ప్రదర్శించడం జరిగింది.విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించి సైన్స్ పట్ల ఉన్న ఆసక్తిని ప్రదర్శించారు.వివిధ రకాల సైన్స్ పటాలను రంగురంగుల కలర్స్ తో నేలపై గీసి ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలం తిరుపతి మాట్లాడుతూ..విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యమన్నారు.ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్స్ ఇంగ్లీష్ మీడియం కృష్ణ,సరస్వతి విద్యాలయం నరేష్,ఆర్ వి స్కూల్ రవీందర్, గ్లోబల్ స్కూల్ రామకృష్ణ,ఆదర్శ విద్యాలయం వెంకట్ రెడ్డి,ఉపాధ్యాయులు గణేష్,ఖాజా పాషా, రాజు, శ్రీను, వినయ్,భాగ్య రాజు, సంతోష్ కుమార్,మమత,జ్యోతి,మమత,నవనీత,వీణా,ఉమ్మేశ్వరి,సృజన లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 11-11-2025

# 12వ తేదీని జరిగే ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**శంఖవరం:నవంబర్ 10(అఖండభూమి న్యూస్):** పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కుట్ర పన్నారని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తెలిపారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు లో ఈనెల 12వ తేదీన జరిగే ప్రజా ఉద్యమ ర్యాలీలో పార్టీ శ్రేణులు విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ వద్ద నుండి పాదయాత్రగా ఎమ్మార్వో కార్యాలయం వరకు వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని ఖండిస్తున్నామని వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రజాసంఘాలు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన.

బియ్యం విరాళంగా అందించిన జనసేన నేత తలపంటి ??????



**శంఖవరం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం, పరమేశ్వరుడికి ప్రీతికరమైన రోజు సోమవారం పురస్కరించుకుని శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. అన్న సమారాధనకుశంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి బియ్యం విరాళంగా అందజేశారు. భక్తులకు తలపంటి బుజ్జి స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత, ఏటీఎంఎస్ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ భక్తులకు అన్నసమారాధన చేయడం ఒక గొప్ప సేవా కార్యక్రమం అని, తలపంటి బుజ్జి ఇప్పటికే తన స్వగ్రామం నెల్లిపూడి లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని, జనసేన పార్టీకి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు.

# సమ్మేటివ్ పరీక్షలు ప్రారంభం పరిశీలించిన యంఇఓలు ఆంజనేయులు , మల్లు నాయక్



**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం : మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రశాంత వాతావరణం లో సమ్మేటివ్ 1 పరీక్షలు ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు తెలిపారు. ప్రతీ రోజూ ఎంఇఓ ఆఫీసు కు వచ్చి ప్రధానోపాధ్యాయులు ప్రశ్నపత్రాలు తీసుకెళ్లాలి.ఆకస్మిక తనిఖీలలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల యర్రగొండపాలెం పాఠశాలను సందర్శించారు.ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నూతన విధానంలో "విద్యార్ధి బుక్ లెట్ " విధానంలో పరీక్షలు నిర్వహించినట్లు , ఈ బుక్ లెట్ లను ప్రతీ విద్యార్ధికీ ,ప్రతీ సబ్జెక్టు కు ఒక్కోటి చొప్పున నిర్వహించాల్సివుంటుందనీ , పరీక్షలు సబ్జెక్టు వారీగా సంబంధిత బుక్ లెట్ లలో పరీక్షలు రాయించి అందులోనే మూల్యాంకనం కూడా చేయాల్సి వుంటుందనీ , మూల్యాంకనం అనంతరం ఈ బుక్ లెట్ లన్నీ కూడా సబ్జెక్టు ఉపాధ్యాయుల వద్దే సంవత్సరం చివరవరకూ భద్రపరచాలనీ , ఉన్నతాధికారుల సందర్శన , పరిశీలనలో వీటిని చూపించాల్సి వుంటుందనీ , ఉపాధ్యాయులందరూ వారు బోధించే సబ్జెక్టుల బుక్ లెట్ లు వారివద్ద , ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో , పాఠశాలలోనే భద్రపరచాలనీ తెలియచేశారు.విద్యార్ధి సంవత్సర పరీక్షలన్నిటికీ , విద్యార్ధి సంవత్సర ప్రగతికీ ఈ బుక్ లెట్ లే కొలమానం కానున్నాయనీ దీనిపై అందరూ అవగాహన పెంచుకోవాలనీ పిలుపునిచ్చారు.ఎక్కడేకానీ పరీక్షా పత్రాలు ఫోటోలు తీయటం , వాట్సప్ లలో పంపించటం లీకేజీలకు పాటు పడటం క్షమించరాని నేరమనీ , ఏమైనా తేడాలొస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎంఈఓ 2మల్లు నాయక్ ఏపీటిఏపీటి డబ్ల్యూ ఆర్ ఎస్ పి టి జి సందర్శించి మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థులు క్రమ శిక్షణ తో పరీక్షలు రాస్తున్నారనీ విద్యార్థులనూ , ఉపాధ్యాయులనూ యంఇఓ అభినందించారు.ఈ కార్యక్రమంలో యంఇఓల తో పాటు ప్రధానోపాధ్యాయులు బాదరయ్య, పెద్ది రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ శ్రీనివాస్ రావు



**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** వై పాలెం.. మండలం లో సుమారు 800 మంది 10 వ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల్లో వసతులు పరీక్షించడానికి వచ్చినట్లు జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ శ్రీనివాస్ రావు తెలిపారు. గత సంవత్సరం 8 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్ల. ఈ సంవత్సరం కూడా నిర్వహించడానికి కావలసిన బల్లలు, లైట్లు, ఫ్యాన్లు, నీటి సరఫరా, లాంటి వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆయన ఎంఇఓలను కోరారు.సమ్మేటివ్ పరీక్షలు కూడా పగడ్బంది గా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఇఓ ఆంజనేయులు,పుల్లలచెరువు ఎంఇఓ ఇందిరా ప్రసాద్, హెచ్ ఎం ఎస్ బాదరయ్య, కూల్లయప్ప, పెద్ది రాజు పాల్గొన్నారు.

# స్టేషన్ స్థల సేకరణపై ప్రజలు నిరాకరణ



**రౌతులపూడి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రౌతులపూడి గ్రామం కోటవీధి సెంటర్ స్త్రీల మరుగుదొడి ఖాళీ స్థలాన్ని ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రజా ప్రతినిధు లు స్టేషను హౌస్ నిర్మించుటకు స్థల సేకరణలో ఈ స్థలాన్ని అధికారులకు చూపించారు. అంతకుముందే గ్రామ మధ్యలో ఉన్న ఈ గ్రామ స్థలాన్ని, గ్రామ యువత గ్రామ నాయకులతో, నియోజవర్గ నాయకులతో ఈ స్థలములో మాకు ఒక గ్రంథాలయం, పిల్లలకు పార్కు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజాప్రతినిధులను 2019లో కోరారు. అప్పటి నియోజకవర్గ పెద్దలు తప్పనిసరిగా ఈ స్థలాన్ని గ్రంథాలయం మరియు పార్కుగా అభివృద్ధి చేద్దామని యువతకు గ్రామ పెద్దలకు మాట ఇచ్చారు. కానీ ఈ మధ్యకాలంలో ఈ మాట గ్రామ పెద్దలు మార్చారు, మారిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మరిచారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటు కంటే, గ్రంథాలయం, పిల్లలకు పార్కు ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద కార్యకర్త సుర్ల శ్రీనివాసు కొంతమంది యువకులు చుట్టుప్రక్కల ఆడపడుచులు మండల తాసిల్దార్ నరేష్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై మండల సాధకుడు రెడ్డి బుల్లబ్బాయి, సుర్ల శ్రీనివాసు గ్రామ ప్రజలు గ్రామ ఆడపడుచులు పాల్గొన్నారు.

# ఈనెల 13న సిపిఐ పార్టీ కార్యవర్గం, సమితి సమావేశం

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు




**కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 13న భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ, మరియు సమితి సమావేశం కొమ్మిక పంచాయతీ కర్ణిక పాలెం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలు సూరిబాబు మాట్లాడుతూ సిపిఐ పార్టీ చేపట్టే ఉద్యమాలు ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న సమితి కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు

# 'గ్రామాల అభివృద్ధే లక్ష్యం వారాంతపు రివ్యూ సమావేశంలో కీలక ఆదేశాలు"





**ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆదేశాలు :** అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, శానిటేషన్%-%ఫాగింగ్‌పై ప్రత్యేక దృష్టి

రంపచోడవరం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామాభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, మరియు పారదర్శక పరిపాలనను మరింత బలోపేతం చేసేందుకు ఎంపీడీవో యాదగిరిశ్వరరావు సోమవారం నాడు వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిశ్వరరావు గ్రామాల్లో పంచాయతీ అనుమతి లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వీఆర్వోలు మరియు సచివాలయ సిబ్బంది పోలీసులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. బంగారు కుటుంబాల సంక్షేమంపై దృష్టి గ్రామాల్లో గుర్తించిన బంగారు కుటుంబాలను (సంరక్షణకు దత్తత తీసుకున్న కుటుంబాలు) మార్గదర్శకులు నిరంతరం పరామర్శిస్తూ ఉండాలని ఆయన సూచించారు. "ప్రతి 15 రోజులకు ఒకసారి ఆ కుటుంబాల వద్దకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకోవాలి, అవసరమైన సహాయాన్ని అందించాలి," అని ఎంపీడీవో ఆదేశించారు.

శానిటేషన్, ఫాగింగ్‌పై కఠిన పర్యవేక్షణ

గ్రామాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఫాగింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలనీ, ప్రతి వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్ తర్వాత తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని ఆయన ఆదేశించారు.

అదే విధంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి, వాటిపై ఎ.ఎల్.వొ. చేపట్టాలని సూచించారు. డ్రైన్స్ మరియు సైడ్ కాలువలను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

హౌసింగ్ పనులు వేగవంతం చేయాలి

ప్రభుత్వ హౌసింగ్ ప్రోగ్రాముల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

సంక్షిప్తంగా యాదగిరిశ్వరరావు ఆదేశాలు

1) అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

2) బంగారు కుటుంబాలను నిరంతరం పర్యవేక్షించాలి.

3) శానిటేషన్, ఫాగింగ్, క్లోరినేషన్ కార్యక్రమాలను పటిష్టంగా కొనసాగించాలి.

4) డ్రైన్స్, కాలువలను శుభ్రపరిచి వ్యాధుల వ్యాప్తిని నివారించాలి.

5) హౌసింగ్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి.

సమావేశంలో పాల్గొన్న అధికారులు ఈ ఆదేశాలను వెంటనే అమలులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

# మాతా శిశు మరణాలకు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి" ౹ రంపచోడవరం ఐటిడీఏ ముట్టడి

ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక : రెండు వారాల్లో చర్యలు లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం





**రంపచోడవరం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం లో మాతా%-%శిశు మరణాలకు కారణమైన వైద్యులపై క్రిమినల్ కేసులు, ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, "ఆదివాసుల ప్రాణాలు డాక్టర్లకు, అధికారులకు, రాజకీయ నేతలకు లెక్కలేనట్టుగా మారాయి. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో నిర్లక్ష్యం కారణంగా వరుసగా మాతా%-%శిశు మరణాలు జరుగుతున్నాయి. ఇది అసహనీయమని" ఆవేదన వ్యక్తం చేశారు. కుంజ శ్రీను వివరించగా, ఆదివారం నాడు ప్రాజెక్టు అధికారి వారితో జరిగిన చర్చల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రతినిధులు మరియు కోటం బాపనమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను, పరిషత్ వినతిపత్రాన్ని స్వీకరించిన ప్రాజెక్టు అధికారి మూడు రోజుల్లో నివేదిక తెప్పించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే, ఆ హామీ అమలు కానట్లయితే రెండు వారాల్లో తిరిగి ఐటీడీఏ ముట్టడి చేస్తామంటూ ఆయన హెచ్చరించారు.

### ప్రాణాలను లెక్క చేయని నిర్లక్ష్యం

కుంజ శ్రీను మాట్లాడుతూ, "రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పని చేసే వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతను పూర్తిగా మర్చిపోయారు. రోగులతో, గర్భిణీ స్త్రీలతో దురుసుగా ప్రవర్తించడం అక్కడ నిత్యకృత్యంగా మారింది. అక్టోబర్ 19న డ్యూటీలో ఉన్న సిబ్బందిపై వెంటనే కేసులు నమోదు చేయాలి. కోటం బాపనమ్మ, ఆమె శిశువు మరణానికి 100 శాతం ఆసుపత్రి నిర్లక్ష్యమే కారణం" అన్నారు.

### వినతి పత్రంలోని ముఖ్య డిమాండ్లు

1) నిర్లక్ష్యానికి బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై క్రిమినల్ కేసులు, ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి.

2) గైనకాలజీతో పాటు అన్ని విభాగాల్లో వైద్యులను సంపూర్ణంగా నియమించాలి.

3) డ్యూటీకి కేవలం సంతకం కోసం వచ్చే వైద్యులపై వేటు వేయాలి.

4) 24 గంటల డ్యూటీ వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయాలి.

5) మాతా%-%శిశు మరణాలు జరగకుండా ఉన్నతాధికారులు వారానికి కనీసం రెండు సార్లు ఆసుపత్రిని పర్యవేక్షించాలి.కుంజ శ్రీను మాట్లాడుతూ, "ఆదివాసి సంక్షేమ పరిషత్ ఇకపై మాతా%-%శిశు మరణాలు జీరో శాతానికి తగ్గే వరకు పోరాటం చేస్తుంది. ఈ ఉద్యమంలో ప్రతి ఆదివాసి కుటుంబం భాగస్వామ్యం కావాలి," అని పిలుపునిచ్చారు.

### ఉద్యమంలో పాల్గొన్నవారు

కోటం బాపనమ్మ కుటుంబ సభ్యులు, కోటం రాజన్న దొర, పోడియం అరుణకుమారి, కోసు దేవి శ్రీదేవి, లలిత కుమారి, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి డి. ప్రదీప్ కుమార్ దొర, ఉపాధ్యక్షులు బోరగ ఎర్రమ్మ, కంగాల అబ్బాయి దొర, పీఠ ప్రసాద్, చూదు ఏడుకొండలరావు దొర, కారు అరుణ కుమారి, కలముల ప్రసాద్ దొర, ప్రజా సంఘాల నాయకులు ఐవి రమణ, మరియు అనేక మంది ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చెప్పేదొకటి .. చేసేదొకటి



-ప్రజల తరుపున ప్రతీ సమస్య పైన పోరాటం చేస్తాం

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 12న ర్యాలీ

-ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు

-నగరంలో 12 వ తారీఖున జరిగే మెడికల్ కాలేజీలు



ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని భరత్ పిలుపు

-8 వి రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవడం ద్వారా ఈనెల 12వ తేదీనపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటీ మోసాలపై 8 వ వార్డుకు రచ్చబండ కార్యక్రమం స్థానిక దానవాయిపేట మెయిన్ పార్క్ వెనుక, డామినోస్ పిజ్జా వద్ద, సోమవారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 8 వార్డుకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి వారి శ్రేయోభిలాషులు కష్టపడి ఏర్పాటు చేశారని అభినందించారు. కొత్తగా జగనన్న నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసి మధ్య దిగువ తరగతి చదివే పిల్లలు డాక్టర్ అవ్వాలనే వారి ఆశలను అడియాశలు చేసే విధముగా ఈ కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది అని భరత్ చెప్పారు... ప్రజల సంక్షేమ పథకాలు అమలులో విఫలం, విద్యార్థుల ఉన్నత విద్యల చదువులకు ఆటంకపరిచే విధముగా సంస్కరణలు, మద్యం సిండికేట్ వ్యవహారాలు, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అరాచక పాలన కు అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రజలు విజ్ఞత గలవారు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో జగనన్న పార్టీ నుండి నిలబడే అభ్యర్థులకు మీరు అండగా నిలబడి గెలిపిస్తే మీ తరపున మీ సమస్యల తరుపున వారు నిలబడతారు అలాగే వారికి వెన్నుదన్నుగా నేను నగరంలో ఉంటానని భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలో బాపట్ల జిల్లా లో ఇద్దరు ప్రతిభ



**బేతాళం అచ్యుతరామరాజు**

**బి హర్షవర్ధన్ రాజు**

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్స్‌లో బాపట్ల నుండి ఇద్దరు అథ్లెట్లు ఘన విజయం సాధించారు బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం అలకాపురం గ్రామానికి చెందిన బేతాళం అచ్యుత రామరాజు రాష్ట్ర స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ లో విజయవాడలో నిర్వహించగా

బి. అచ్యుత రామరాజు వయస్సు 70%-%74 మధ్య గ్రూపులో

1 గోల్డ్ గోల్డ్ మెడల్

3 సిల్వర్ మెడల్స్ సాధించగా

అలకాపురం

గ్రామానికి చెందిన

బి హర్షవర్ధన్ రాజు విశాఖపట్నంలో జరిగిన

అండర్19 స్కూల్ గేమ్స్ స్టేట్ మీట్

2 గోల్డ్ మెడల్స్

1 బ్రోంజ్

మెడల్స్ సాధించి బాపట్ల జిల్లాకు స్విమ్మింగ్ లో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారుఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి ఇద్దరికీ అభినందనలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ బాపట్ల జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ మెంబెర్స్ తెలియజేశారు

# అఖిల్ స్కూల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం





**ప్రత్తిపాడు, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఉత్తమ విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు.సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో అఖిల్ విద్యా సంస్థల్లో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు,ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక,మానసికంగా ఇబ్బందులు,మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్,మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మరియు అధ్యాపక బృందం,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు





**శ్రీశైలం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు.

ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్వహణలో జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. ప్రస్తుతం శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలుగా పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాసత్యశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివుడు పరవశమున తాండవమాడెను. శివ శివ భవ భవ, అయిగిరినందిని, శివాష్టకం, నమశ్శివాయతే తదితర గీతాలకు, అష్టకాలకు విజయహర్షిణి, మానస, భావజ్ఞ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా ఎస్. ప్రియ మరియు వారి బృందం, విజయనగరం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశస్తుతి, మూషికవాహన, శివపంచాక్షరి తదితర గీతాలకు సుప్రియ, రాజేష్, లక్ష్మి తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కార్తికమాసం ధార్మిక కార్యక్రమాలలో భాగంగా కార్తీక మూడవ సోమవారం సందర్భంగా పుష్కరిణీ వద్ద కార్తీకదీపోత్సవంపై ప్రవచన కార్యక్రమాన్ని మరియు లక్షదీపోత్సవంపై ప్రత్యేక వ్యాఖ్యానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో డా. ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్, కడప వారు కార్తీకదీపోత్సవంపై ప్రవచనాన్ని వినిపించనున్నారు.

# ఇర్రిపాక శివ కేశవుల ఆలయాలను, ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న అరుణాచల మాధవి అమ్మ




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆహ్వానం మేరకు, ప్రముఖ నాయనార్ల చరిత్రకారిణి,ఆధ్యాత్మిక ప్రవచనకర్త,అరుణాచలమాధవి అమ్మ జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన ఉన్న శివ కేశవుల క్షేత్రం దర్శించుకున్నారు. వారికి ఆ క్షేత్రం యొక్క విశిష్టత కోటి పార్థివ లింగాలు తయారుచేసి ఏలేరు నదిలో నిక్షిప్తం చేయడం, శివ కేశవుల విగ్రహ ప్రతిష్ట ,త్వరలో జరగబోయే కోటి రాతి లింగాల ప్రతిష్ట గురించి, ఆలయ విశిష్టత గురించి, మాధవి అమ్మ కి ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు, జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ఆమెను ఘనంగా స్వాగతించి ఆలయమంతా తిలకింపజేశారు. జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక మాసంలో, ఆఖరి సోమవారం రోజున, శివ కేశవుల ఇరువురికి ఒకేసారి పంచామృత అభిషేకాలు, ఏలేరు లో ప్రవహిస్తున్న నదీ జలాలతో 108 బిందెలు తో జలాభిషేకం మహోత్సవం గురించి,అమ్మకితెలియజేశారు,ఈ సందర్భంగామాధవి అమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ చాలా ఆధ్యాత్మిక సంపదను పొందిన వ్యక్తి, వారి యొక్క సేవలు ఆ పరమేశ్వరుడు వెంకటేశ్వర స్వామి వారి స్వీకరిస్తున్నారు. అందుకే వారితో మహత్కార్యాలుచేయిస్తున్నారని వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు, యొక్క పుణ్యక్షేత్రం చాలా పవిత్రమైనది ఏలేరు జలాలతో జ్యోతిర్లింగాలతో శివ కేశవులతో ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈ యొక్క క్షేత్రాన్ని పరిసర ప్రాంత ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ సద్వినియోగం చేసుకొని ఈ క్షేత్రాన్ని దర్శించుకుని శివ కేశవుల యొక్క కరుణాకటాక్షాలు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మాధవి అమ్మని తీసుకురావడమే కాకుండా వారిని క్షేమంగా గమ్య స్థానానికి వెళ్లే వరకు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి బాధ్యత వహించారు, ఈ కార్యక్రమంలో అమ్మని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## శ్రీశైలాన్ని కలుపుకొని మార్కాపురం జిల్లాను ప్రకటించాలి

కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలి

రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ డిమాండ్




**యర్రగొండపాలెం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా శ్రీశైలాన్ని కలుపుతూ మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని, జిల్లాకు కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపడం ద్వారా జిల్లాకు ఆదాయం ఉంటుందన్నారు. అలాగే కాటమరాజు ప్రకాశం జిల్లాకు చెందిన 13వ శతాబ్దపు యోధుడు, దీనికి సంబంధించిన అనేక కథలు, శాసనాలు జిల్లాలో ఉన్నాయి. ఆయన ముఖ్యంగా కనిగిరి పరిపాలించాడని చెబుతారు. కనిగిరి కోట, బావులు ఆయనతో ముడిపడి ఉన్నాయి. ప్రస్తుతం కూడా ఆయన పేరు మీద తిరునాళ్లు జరుగుతాయి. కావున చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాటమరాజు పేరును జిల్లాకు నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అదృశ్యం అయినా నాగేంద్రబాబు ఆచూకీ తెలియపరుస్తాం

పుల్లలచెరువు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్



**పుల్లల చెరువు నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని పిడికిటివారిపల్లి గ్రామానికి చెందిన పువ్వాకాయల నాగేంద్రబాబు 19 సంవత్సరాలు, అను వ్యక్తి కనిపించడం లేదని నాగేంద్రబాబు తండ్రి వెంకటేశ్వర్లు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ నమోదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ విచారించగా నాగేంద్రబాబు అనే వ్యక్తి 5.వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి వారి ఇంటిలోనించి ఎవరికి చెప్పకుండా కనిపించకుండా ఎక్కడికో వెళ్లిపోయినాడు అని, అప్పటినుండి అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలలో చుట్టాల వద్ద దేవస్థానాల వద్ద వెతికి అతని ఆచూకీ కనిపించకపోయేసరికి, 10వ తేదీ న పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ కు వచ్చి అతని అదృశ్యం గురించి తండ్రి పువ్వాకాయల వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ .ఎల్ సంపత్ కుమార్ తెలుపుతూ, పై వ్యక్తిని పైన తెలియపరచిన వ్యక్తి ఆచూకీ తెలిసిన యెడల వారు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ కి సమాచారం ఇవ్వవలసిందిగా తెలపడం అయినది.

## బాపట్లలో సినిమా తీస్తున్నా సినీదర్శకుడు దిలీప్ రాజా



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** బాపట్లలో నూతన సినిమా షూటింగ్ సినీదర్శకుడు దిలీప్ రాజా చేస్తున్నట్లుగా సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. సినిమా చిత్రీకరణ నిమిత్తం సోమవారం ఆయన నిర్మాత పవన్ కుమార్ తో కలిసి బాపట్ల, సూర్యలంక తదితర ప్రదేశాలలో పర్యటించారు దర్శకుడు దిలీప్ రాజా మీడియాకు వివరాలను తెలిపారు సూర్యలంక సముద్రతీరాన్ని తనసినిమాలో ఆంధ్రాగోవా ప్రేక్షకులు చూడగలరని ధీమాను ఆయన వ్యక్తంచేశారు ఆంధ్ర ప్రదేశ్ లో సినిమా చిత్రీకరణకు కావాల్సిన అందమైన లోకేషన్లు పుష్కలంగా ఉన్నాయని దిలీప్ రాజా వివరించారు నిర్మాత పవన్ కుమార్ మాట్లాడుతూ సినిమాని పూర్తిగా పాటలతోసహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే చిత్రీకరిస్తామన్నారు త్వరలో నటీనటులుసాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు కార్యక్రమంలో నటుడు మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు

## రామవరం, రాజుపాలెం రోడ్డుకు మోక్షం కల్పించండి... ఎంపీ తంగళ్ళ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాజుపాలెం నుండి రామవరం వరకు దాదాపు 20 గ్రామాల కనెక్టివిటీ ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు చెరువులను తలపిస్తూ అధ్వానంగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వం మొదలైట్టి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఎక్కడ పనులు అక్కడే ఉండడంతో ముఖ్యంగా గర్ల్స్ ట్రైబల్ కాలేజ్ స్టూడెంట్స్, ఇదే రోడ్డుపై ఆధారపడ్డ ఆయా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధ్వానంగా ఉన్న రోడ్ ప్రస్తుత దుస్థితి ని వీడియో ఫోటోస్ తో సహా చూపించి సమస్య తీవ్రతను వివరించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దృష్టికి తెలియజేసి పనులు త్వరితగిన పూర్తి చేయాలని కాకినాడ పార్లమెంటరీ సభ్యులు తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ నియోజ గ్రామ జనసేన పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్,జగ్గంపేట మండల జనసేన యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్,తాళ్లూరు ఎంపీటీసీ సభ్యులు గోళాల రాజా, పుష్పర దీసి, జనసేన కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు కాకిలేటి బాబ్జి, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దేగల విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిదుగు జయబాబు,వీరవరం గ్రామ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మలిశెట్టి గణేష్, బూరుగుపూడి గోనేడ గ్రామ జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాస్,జోకా విజయ్, గండి విజయ్, కొమ్మిరెడ్డి చక్రధర్, నాతిపము ఏసు తదితర ముఖ్య జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వన సమారాధనలో పాల్గున్న జనసేన నేతలు



**శంఖవరం,నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కార్తీక మాసం వన సమారాధన కార్యక్రమాన్ని సోమవారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఏలేశ్వరం జనసేన పార్టీ అధ్యక్షుడు కోలా వీరబాబు ప్రతి సంవత్సరం స్థానికంగా వన సమారాధనను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా స్థానికంగా ఉన్న ఏలేరు కాల్వను ఆనుకుని ఉన్న తన పొలాల మధ్య తోటల్లోని ఉసిరి చెట్టుకు పూజలతో ప్రారంభించి వనసమారాధనను నిర్వహించారు. మండలంలోని ప్రజలకు, నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ బంధువులకు విందును ఏర్పాటు చేశారు. ఈయన ఆత్మీయ ఆహ్వానాన్ని అందుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ పూర్వపు ఇంచార్జి వరుపుల తమ్మయ్యబాబు, విజయవాడ ప్రాంతీయ డివిజన్ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు గొల్ల నాగేశ్వరరావు, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు మేకల కృష్ణ, జనసేన కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, నియోజకవర్గం జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, రావూరి వెంకటేశ్వరరావు,జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 15న వజ్రకూటం శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

గ్రామ సర్పంచ్, కీర్తి సుభాష్



**శంఖవరం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 15వ తారీఖున వజ్రకూటం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా జరుగుతుందని గ్రామ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్ అన్నారు, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వజ్రకూటం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాలను 15 వ తేదీన నుండి జరగనున్నాయి. ఈ మహోత్సవాలను పురస్కరించుకుని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం 8:45 గంటలకు పందిరి రాటను భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రతిష్ఠించారు. తదుపరి గ్రామ ముత్తైదువులు అందరూ పసుపు వాయి దంచే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్ మాట్లాడుతూ... కళ్యాణం రోజు 15 న ఉదయం 8 గంటల నుండి పూర్ణకుంభాలతో గ్రామోత్సవం, 9 గంటలకి హోమం, 10 గంటల నుండి 12 గంటల వరకు కళ్యాణం, అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ సత్యవతి దంపతులు, సకురు విష్ణు మూర్తి, కోలా ఈశ్వరుడు, చిన్నారి దొరబాబు, కీర్తి శ్రీనివాస్, కేశంగి సూర్యారావు, కేశంగి బుచ్చిరాజు, కీర్తి నాగేశ్వరరావు, కీర్తి రమణ, కీర్తి రాజు, కేశంగి నాగేశ్వరరావు, కేశంగి సుబ్బారావు, కర్రి సత్యనారాయణ, కేశంగి తాతారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ములగపూడి గ్రామంలో కార్తీక వన సమర్ధనా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ రాజా




**రౌతులపూడి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రౌతులపూడి మండలం, ములగపూడిలో వైభవంగా నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన లో ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సామూహిక వనభోజనంలో స్వామివారి అన్నప్రసాదములు భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "కార్తీకమాసం అత్యంత పవిత్రమైనది అని ,ఈ మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం మన పురాతన సంస్కృతిలో భాగం అని ,ఇది ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్య పరంగా కూడా ఎంతో మేలు చేస్తుంది. అన్నారు .

## 7వ వార్షికోత్సవం కాపు కార్తీక వనసమారాధన మహోత్సవం వేడుక లో పాల్గొన్న మురళిరాజు




**ప్రత్తిపాడు నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కాపు యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనసమారాధన నేషనల్ హైవే వెల్లరి రోడ్ – రాజుగారి తోట లో 7వ వార్షికోత్సవం కాపు కార్తీక వనసమారాధన మహోత్సవంలో పాల్గొని అన్నదానానికి 5000 రూపాయలు విరాళాలు అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు ,నల్ల వెంకటేష్ ,కాపు యూత్ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పద్మమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాతవరం మండలం కూటమి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మమ్మకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన నాతవరం మండలం కూటమి నాయకులు పద్మమ్మ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని నాతవరం మండలంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు బాసటగా నేను ఉన్నానని భరోసా ఇచ్చిన పద్మమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తెలిపారు

## మున్సిపల్ కార్మికులకుఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక భూమి ఇవ్వండి

వచ్చే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయండి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్

**రాజమహేంద్రవరం , నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇళ్ల స్థలాల లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఆవఠ్వలోని మేకల కబేళా వద్ద ఉన్న స్థలాన్ని మున్సిపల్ కార్మికులకు కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎవరైతే విధి నిర్వహణలో చనిపోయారో వారందరికీ వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండినకార్మికులకు వారి వారసులకు వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు వచ్చే గోదావరి పుష్కరాలకు నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు కమిషనర్ కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 11-11-2025

## దానధర్మ ట్రస్ట్ గడపగడపకు ధర్మ ప్రచారం

వారాహి పీఠాధిపతి శ్రీశ్రీ అరుణానంద స్వామీజీ





కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్): సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ, ఆచరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వారాహి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అరుణానంద స్వామీజీ పిలుపునిచ్చారు. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ గడపగడపకు ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ధర్మ ప్రచార కార్యక్రమంలో అరుణానంద స్వామీజీ పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి సనాతన ధర్మాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ధర్మ మార్గంలోనే ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. చుట్టుబంద గ్రామ శాంతి దుర్గమ్మ ఆలయంలో లోక కళ్యాణార్థం లక్ష్మీ గణపతి మృత్యుంజయ హెూమాన్ని స్వామీజీ నిర్వహించారు. గడపగడపకు ధర్మ ప్రచారంలో భాగంగా స్వామీజీ ఇంటింటికి వెళ్లి ధర్మప్రచారాన్ని, ధర్మాన్ని పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను మేలును ప్రజలకు వివరించారు.

## ఉదయం 9:30 ని:లకు కాళీ కుర్చీలతో యానం మున్సిపాలిటీ కార్యాలయం సమయపాలన పాటించని ఉద్యోగులు.






యానం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్): సోమవారం ఉదయం 9-30 నిమిషములకు యానం మున్సిపాలిటీ కార్యాలయమునకు ప్రజాసమస్యపై ఫిర్యాదు చేయుటకు ఫిర్యాదుదారుని పర్యావరణ పరిరక్షణా సమితి కో-ఆర్డినేటర్ దళిత బహుజన ఫ్రంట్ కో-ఆర్డినేటర్ మున్సిపల్ కార్యాలయముకు వెళ్ళగా అక్కడ ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయని వాపోయిన అనిత శ్రీ. ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం 8:45 ని నుండి మధ్యాహ్నం 1-00 వరకూ మరలా 2-00 నుండి 5-45 వరకూ అధికారులు వారియొక్క విధులు నిర్వర్తించాలని కానీ దీనికి భిన్నంగా యానం మున్సిపాలిటీలో పనిచేసే కొంతమంది ఉద్యోగుల పనితీరులు అధ్వాన్నంగా ఉన్నదని, ప్రభుత్వం నిర్ణయించిన పనివేళల్లో మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఎక్కడకు వెళ్లారని ఆరాతీయగా మున్సిపల్ ఉద్యోగులకు సెవెంత్-పే కి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయని అందుకు మున్సిపల్ ఉద్యోగులు ప్రభుత్వ పనివేళల్లో వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావుకు సన్మానం చేయడానికి వెళ్లారని అనిత శ్రీ తెలిపారు.. యానం ప్రభుత్వ కార్యాలయాలలో ఇంత జరుగుతున్నా ప్రాంతీయ పరిపాలన అధికారి మరియు ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ అయిన అంకిత్ కుమార్ ఐ.ఏ.ఎస్ నిద్రపోతున్నారా అని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..ఏది ఏమైనా ఫిర్యాదు చేయుటకు వెళ్లిన సమయంలో సంబంధిత మున్సిపల్ అధికారులు లేకపోవడంతో పుదుచ్చేరి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని అనిత శ్రీ తెలిపారు.

## పైథాన్ ఆర్టిపిషియల్ ఇంటిలిజెన్స్ కోర్స్ పై విద్యార్థినీ లకు శిక్షణ తరగతులు.

ప్రిన్సిపాల్ డా. కె. సుధా.




**నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థిని, విధ్యార్థులు పైథాన్ మరియు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కోర్స్ ను ఎంపిక చేసుకొనుటకు 5, రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా తెలిపారు. కొయ్యూరు మండలం మరియూపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం పి ఎం ఉషా పథకంలో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి చిట్టబ్బాయి ఆధ్వర్యంలో ఇక్కడ కళాశాల విద్యార్థినులకు పైథాన్, ఆర్టిఫీషియల్, ఇంటిలిజెన్స్ కోర్స్ ను అవసరం పై సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ నీ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజబాబు, శేఖర్, కార్తీక్ రెడ్డి, దవలప్మెంట్, డేటా సైన్స్, ఆటోమేషన్, స్టాఫ్ వేరే దవలప్మెంట్ తదితర వాటిపై విశోధికరిస్తం అని అన్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు ఇళ్లు భస్మం కట్టుబట్టలతో బయటపడ్డ బాధితులు"

ఎటపాక మండలం నల్లకుంటలో ఘటన ఆస్తి నష్టం లక్షల్లో అంచనా





**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో సోమవారం నాడు సాయంకాలం సమయమున జరిగిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగకపోయినా, ఇళ్లలో ఉన్న గృహెూపకరణాలు, ధాన్యం, వస్త్రాలు మంటల్లో కాలిపోయాయి. ప్రాంతీయులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామంలోని ఒక ఇంటిలో విద్యుత్ లైన్‌లో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. ఆ మంటలు క్షణాల్లోనే పక్కనున్న మరో తాటాకి మీదకు వ్యాపించి రెండూ పూర్తిగా మంటల్లో మునిగిపోయాయి. బాధితులు కట్టుబట్టలతోనే బయటపడటం ఆ గ్రామంలో తీవ్ర ఆందోళన కలిగించింది. స్థానికులు నీటి బిందెలతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా, అప్పటికే ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని గ్రామస్థులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న ఎటపాక విద్యుత్ సిబ్బంది, పంచాయతీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధితులకు అగ్నిప్రమాద సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఆందోళన వాతావరణం ప్రమాదం తర్వాత గ్రామంలో ఆందోళన, భయభ్రాంతి వాతావరణం నెలకొంది. ఈ సంఘటనతో విద్యుత్ లైన్‌లు సురక్షితంగా లేవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. "గ్రామంలో పాత తీగలు, పాడైన మీటర్లు ఉన్నందున ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు కోరారు.

**ప్రమాదంపై విచారణ కోరిన ప్రజలు**

గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ఈ ఘటనపై అధికారుల దృష్టి సారించి బాధితులకు తక్షణ సహాయం, గృహ పునర్నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు.

## నిబద్ధతతో పనిచేసి పోలీసు శాఖకు మంచిపేరు తీసుకొనిరావాలి

హెూంగార్డు గా నియామకపత్రాలను అందించిన.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్



**నంద్యాల జిల్లా శ్రీశైలం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ యూనిట్ ఖజాపీర్ మరియు నంద్యాల యూనిట్ లలో జాఫర్ వలి హెూంగార్డ్ గా విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతు మరణించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నుండి వారికి రావసిన బెన్ఫిట్స్ అందించడం జరిగిందిఅనంతరం నేడు ఖజాపీర్ భార్య జహీర్ బీ మరియు జాఫర్ వలి భార్య తయాబా బేగమ్ గారికి హెూంగార్డ్ గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా నేడు జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ %శ్రూ% చేతుల మీదుగా నంద్యాల జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం నందు హెూంగార్డ్ గా నియమించిన ధృవపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహించకుండా నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ శాఖకు మీ యూనిట్ కి మంచి పేరు తీసుకురావాలని, మీకు ఏ సహాయం కావాలన్నా పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ పాల్గొన్నారు.

# 'ఆదివాసీల హక్కుల కోసం ఒక్కటవ్వాలి భారత్ ఆదివాసీ పార్టీలో 50 కుటుంబాల చేరిక"

అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం

చింతలపూడిలో పార్టీ బలం పెంచుకున్న భారత్ ఆదివాసీ పార్టీ



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, స్వాభిమాన రక్షణ కోసం భారత్ ఆదివాసీ పార్టీ బలోపేత దిశగా మరో అడుగు వేసింది. ఈ రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం చింతలపూడి గ్రామ పంచాయతీలో సుమారు 50 కుటుంబాలు భారత్ ఆదివాసీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రంపచోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో, వై.రామవరం మండల అధ్యక్షుడు కురసం సత్యనారాయణ దొర నేతృత్వంలో జరిగింది. "ఇప్పుడు అద్దె ఇంటి నుంచి సొంతింటికి వచ్చినంత ఆనందం" కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, "ఇంతకాలం మనకు సొంత పార్టీ లేకపోవడంతో గిరిజనేతర నాయకుల పాదాల కింద మోకరిల్లాల్సి వచ్చింది. ఇప్పుడు మనకంటూ ఉన్న పార్టీ 'భారత్ ఆదివాసీ పార్టీ'లో చేరడం అద్దె ఇంటి నుంచి సొంతింటికి వచ్చినంత ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

**"78 ఏళ్లు గడిచినా అభివృద్ధి చీకటిలోనే ఆదివాసీ ప్రాంతాలు"**

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కురసం సత్యనారాయణ దొర మాట్లాడుతూ ౦ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి చీకటిలోనే ఉంది. అగ్రవర్ణ రాజకీయ పార్టీలు ఆదివాసీలను మోసం చేశాయి. మనం అమాయకులమనే పేరుతో అన్ని రంగాల్లో మన హక్కులు హరించారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ యువతకు ఉపాధి లేదు, ఉద్యోగావకాశాలు లేవు, సరైన రహదారులు లేవు. మన కోసం చట్టాలు ఉన్నా వాటిని కాపాడే నాయకులు లేరు. అసెంబ్లీలో మన సమస్యలపై ఒక్క ఎమ్మెల్యే అయినా బల్లగుద్ది మాట్లాడడం లేదు. మన హక్కులు, సంస్కృతి కోసం నిజమైన రక్షణ కవచం భారత్ ఆదివాసీ పార్టీ మాత్రమే," అని ఆయన స్పష్టం చేశారు."గిరిజనేతరుల వలసలను అరికట్టాలి" ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజనేతరుల అక్రమ వలసలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రజా ఉద్యమం అవసరమని ఆయన అన్నారు. "ప్రజా హక్కులు రక్షించాలంటే అధికారంలో భారత్ ఆదివాసీ పార్టీ రావాలి" అని సత్యనారాయణ దొర పిలుపునిచ్చారు.

**ఉద్యమం బలోపేతానికి ఆదివాసీ నాయకుల పిలుపు**

ఈ కార్యక్రమంలో గంగవరం మండల అధ్యక్షుడు కుంజం తమ్మన దొర, ఇన్‌ఛార్జి చుంకపు బాబురావు, రంపచోడవరం మండల అధ్యక్షుడు పండా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి తుమ్ముడు వెంకటరెడ్డి, మారేడుమిల్లీ మండల అధ్యక్షుడు బలిజ చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లాల భీమ్‌రెడ్డి, యువజన కన్వీనర్ రేవుల సుగ్గిరెడ్డి, దేవీపట్నం మండల అధ్యక్షుడు చవలం విద్యాసాగర్, రాజోమ్మంగి మండల యువజన కన్వీనర్ గుమ్మడి లోవప్రసాద్, గుర్తేడు మండల అధ్యక్షురాలు పల్లాల కాసులమ్మ (రోజా), నక్క శ్రీను, రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు కత్రం రామదాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఐక్యతకై కదిలిన గిరిజనం.



గ్రామాభ్యుదయం కోసం ఆరాటం.

చెరపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు



చింతపల్లి, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, లోతుగెడ్డ పంచాయితీ, చెరపల్లి గ్రామంలో గ్రామ ప్రజలంతా కలిసి గ్రామ ఐక్యత,అభివృద్ధి, పరస్పర సహకారం లక్ష్యంగా గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సమస్యలు వచ్చినప్పుడు ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ, శుభకార్యాలు గానీ, దుఃఖకార్యాలు గానీ ఏదైనా వచ్చినప్పుడూ గ్రామస్థులు కలిసికట్టుగా ఉండాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారుఅలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని సూచనలు చేయబడినవి. రాబోయే ఎన్నికలలో గ్రామాభివృద్ధి కోసం సరైన నాయకులను ఎన్నుకోవాలన్న అంశంపైనా చర్చ జరిగిందన్నారు. ఈ సమావేశంలో గ్రామ యువతలో నుంచి 20 మంది సభ్యులతో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ కమిటీ నిర్ణయాలు:

1. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి పెద్దల సమక్షంలో చర్చించి, అవసరమైతే ఉన్నతా ధికారులకు తెలియజేసి పరిష్కారం తీసుకొనడం.
2. రాత్రిపూట చదివే విద్యార్థుల కోసం గ్రామంలో ట్యూషన్ సదుపాయం కల్పించడం.
3. గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం.
4. గ్రామంలో నెలకు ఒకసారి కాలువలు, వాగులు, తుప్పలు శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించడం.
5. గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే వెంటనే వైద్యసేవలు అందేలా ఆసుపత్రికి చేర్పించడం.
6. గ్రామంలో సంవత్సరానికి రెండు సార్లు గ్రామస్థులందరూ పాల్గొనే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయడం.
7. ప్రతి సంవత్సర%శీ% గ్రామంలో జరిగే పండగాలకు ఇతర కార్యక్రమాలకు ఈ కమిటీ అధీనంలోనే జరుగుతుంది.
8. ఈ కమిటీలు రెండు సంవత్సరాలు కాలం పనిచేస్తుందన్నారు.

కమిటీ పదాధికారుల వివరాలు:

| | |
|---|---|
| అధ్యక్షులు | దేపురం రాజు |
| ఉపాధ్యక్షులు | మువ్వల కృష్ణ, దొంకడా వెంకాయమ్మ |
| కార్యదర్శులు | తోట శ్రీను, దొంకడా వెంకటరావు, గరికి సత్యనారాయణ, గెమ్మెల రాంబాబు,తోట కొండమ్మ |
| కోశాధికారులు | కళ్యాణం ప్రసాద్ బాబు, వంతల రూబెన్ రాజు,దేపురం మచ్చులమ్మ |

కమిటీ సభ్యులుగా

కిల్లో సురేష్, దొంకడా దారబాబు, దొంకడా గిరి, వంతల ఆనంద్, కిల్లో పొట్రాజు, దేపురం అప్పారావు, తోట వెంకటరావు, గెమ్మెల చిన్నయ్య, కొర్ర రాంబాబు, గెమ్మెల సుమన్ తదితరులు వున్నారు,

గ్రామ పెద్దమనుషులు: మునూషాబు దొంకడా రాంబాబు.పెద్దలు తోట సన్యాసయ్య.దేపురం రాంబాబు. దేపురం నూకరాజు.తోట లింగమూర్తి. కిల్లో భగవాన్. డి.వి.వి. రమణ.గెమ్మెల సుబ్బారావు లు వున్నారు. ఈ కమిటీ గ్రామంలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి భాగస్వామ్యంతో నడుచుకుంటూ గ్రామ ఐక్యత, సహకారం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందని గ్రామస్తులు తెలిపారు.

## కార్తీక మాసోత్సవం పురస్కరించుకొనిలక్షదీపోత్సవం,పుష్కరిణిహారతి







**శ్రీశైలం నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కార్తిక మూడవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సం మరియు పుష్కరిణిహారతిని నిర్వహిస్తోంది. లోకకల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పుష్కరిణి హారతి దశవిధ హారతులు ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి.కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుంది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి.

దశహారతులు – దర్శనఫలంఓంకారహారతి : పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి. నాగహారతి ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.త్రిశూలహారతి : ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి.

నందిహారతి ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.సింహహారతి : ఈ సింహహారతిని దర్శించడం, వలనశత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.సూర్య హారతి ఈ సూర్య హారతిని దర్శించడం, వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షులభిస్తుంది.

చంద్రహారతి ఈ చంద్రహారతి దర్శించడం, వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాతొలగిపోతాయి. మానసికప్రశాంతతలభిస్తుంది.

కుంభహారతి ఈ కుంభహారతి,ని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయినక్షత్రహారతి ఈ నక్షత్రహారతిని ,దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది,కర్పూరహారతి ఈ కర్పూరహారతిని ,దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి.యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి.

## యానం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సొంత ఎలక్ట్రిక్ వాహనాలు ఆసుపత్రిలోనే ఛార్జింగ్ నిద్రమత్తులో డి.డి మరియు ఎ.డి..



**యానం, నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు తమ వ్యక్తిగత ఎలక్ట్రిక్ మోటార్ బైకులు ఆసుపత్రి ఆవరణలోనే ప్రభుత్వ విద్యుత్ సదుపాయాన్ని ఉపయోగించి చార్జింగ్ చేస్తున్న వైనం.. ఆసుపత్రి అధికారులకు ఈవిషయం తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని పర్యావరణ పరిరక్షణా సమితి కో-ఆర్డినేటర్ దళిత బహుజన ఫ్రంట్ కో-ఆర్డినేటర్ దుగ్గుదూర్తి అనిత శ్రీ తెలిపారు..పార్కింగ్ ఇబ్బందిగా ఉందని బయట వాహనాలను లోపలికి అనుమతించకుండా ఎక్కడ బడితే అక్కడ వారు లోపల ఛార్జింగ్ పెట్టుకోవడంపై దారుణమని, సాధారణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వనరులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ నియమాలకు విరుద్ధమని ఈ విషయంపై డిప్యూటీ డైరెక్టర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని, అక్రమ వినియోగంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని అనిత శ్రీ కోరుతున్నారు.

## గవిరెడ్డి గురునాథ్ నూతనంగా ప్రారంభించిన మినీ రైస్ మిల్ నాటు కోళ్ల ఫారం మరియు కొరమెన చేపల పెంపకం వ్యాపారాలని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్తిప్రభ రాజా







**రౌతులపూడి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ఏ. మల్లవరం గ్రామ టిడిపి నాయకుడు శ్రీ గవిరెడ్డి గురునాథ్ నూతనంగా ప్రారంభించిన మినీ రైస్ మిల్, నాటు కోళ్ల ఫారం, మరియు కొరమేను చేపల పెంపకం వ్యాపారాలను ఎమ్మెల్యే శ్రీ వరుపుల సత్యప్రభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ "ప్రస్తుతం యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వసక్తితో స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలనుకోవడం శుభ పరిణామం అన్నారు .. మన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత చిన్నతరహా పరిశ్రమలు, కోళ్ల పెంపకం, చేపల పెంపకం వంటి వ్యాపారాలు సమాజ ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయి," అని తెలిపారు. "గవిరెడ్డి గురునాథ్ స్వయంగా సొంత కృషితో ఈ మూడు వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 11-11-2025

## అమెరికా వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఒప్పుకుంది డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వాణిజ్య ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉక్కు, అల్యూమినియం వాటి ఉత్పన్న ఉత్పత్తులపై అమెరికా విధించే భద్రతా సుంకాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఖ్యమైన చర్యలో అమెరికాకు మంజూరు చేసిన వాణిజ్య రాయితీలను నిలిపివేయాలనే ఉద్దేశ్యాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వాణిజ్య సంస్థకి తెలియజేసింది. ప్రతిపాదిత రాయితీల సస్పెన్షన్ ఎంపిక చేసిన %ఖా% ఉత్పత్తులపై సుంకాలను పెంచే రూపంలో ఉండవచ్చు. ఇండియా ఇంకా ఆ వస్తువుల జాబితా వెల్లడించనప్పటికీ, 2019లో ఇదే విధమైన చర్యలో బాదం, యాపిల్స్ నుండి రసాయనాల వరకు 28 ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది.

## అధ్వానంగా ఎల్లమ్మ రహదారి...

చెరువు నీళ్లు పారకంతో ఇబ్బందులు పడుతున్న భక్తులు..

మినీ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు విన్నపం.

మాజీ ఎంపీపీ టిడిపి లీడర్ జ్ఞానేశ్వర్ గౌడ్ పర్యవేక్షణ.

ఎమ్మెల్యే చొరవతో మినీ బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులను కలుస్తామని హామీ...







**వెల్దుర్తి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్) :** పట్టణ శివార్లలో వెలసిన ముండ్ల మరి ఎల్లమ్మ గుడి రస్తా అద్వానంగా తయారైందని భక్తులు వాపోతున్నారు. ఎల్లమ్మ గుడి వైపు వెళ్లాలా అంటే పారునీలలో కాళ్లు జారి, ద్విచక్ర వాహనాలు క్రింద పడుతున్నాయి. ప్రతి మంగళవారం ఎంతో రద్దీగా తిరిగే రహదారి ఇప్పుడు ప్రమాదాలకు దారితీస్తుంది. ఎల్లమ్మ రహదారిని శాశ్విత పరిష్కారంగా మినీ బ్రిడ్జి ఏర్పాటు చేసి భక్తుల కష్టాలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. భక్తులు నీటిలో ద్విచక్ర వాహనాలతో జారీ పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ రహదారిని హుటాహుటిన పర్యవేక్షించడం జరిగింది. ఈ రహదారిపై వస్తున్నటువంటి నీటిని పరిశీలించడం జరిగింది. ద్విచక్ర వాహనాలు జారడంతో స్వల్ప గాయాలతో బయటపడుతున్న ప్రజలు. శాశ్విత పరిష్కారం వైపు అడుగులు వేస్తామని మీడియాకు తెలిపారు. సంబంధిత అధికారులను కలిసి రహదారి పనులను ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు.

### ముళ్లపొదలతో మూసుకుపోయిన ఎల్లమ్మ గుడి రహదారి..

రెండు జెసిబిలతో ముళ్ళ కంపలను తొలగిస్తున్న దృశ్యం..

వెను వెంటనే ఉండి రహదారి పనులను చేయిస్తున్న మాజీ ఎంపీపీ టిడిపి

టిడిపి లీడర్ జ్ఞానేశ్వర్ గౌడ్..





**వెల్దుర్తి నవంబర్ 10 (అఖండ భూమి న్యూస్) :** పట్టణ శివార్లలో ముళ్లపొదలతో మూసుకుపోయిన రహదారిని మాజీ ఎంపీపీ టిడిపి లీడర్ జ్ఞానేశ్వర్ గౌడ్ సోమవారం కంప చెట్లను రహదారికి ఇరువైపులా తీయించడం జరిగింది. ఈ సందర్భంగా గుడి దగ్గర నుండి మొదలుకొని వాగు వంక వరకు ముళ్లపోదలను తొలగించడం జరిగింది. దీంతో భక్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. గుడి రహదారి శుభ్రం చేయించడం వలన భక్తులకు రాకపోకలు ఇబ్బందులు లేకుండా ఎల్లమ్మ గుడికి వెళ్ళవచ్చని తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దులు గట్టు వెంకటేశ్వర్లు టిడిపి కార్యకర్తలు వాచీల మల్లీ, హరి, గిడ్డయ్య, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## స్టన్నింగ్ లుక్స్‌తో కిర్రాక్ ఫీచర్స్‌తో నయా బైక్స్.. ఫీచర్స్ తెలిస్తే మైండ్ బ్లాంక్











భారతదేశంలో యువత బైక్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలకు తగ్గతున్న ప్రజారవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ బైక్ ఉండడం పరిపాటిగా మారింది. అలాగే ఈ బైక్స్ మైలేజ్‌తో పాటు సూపర్ లుక్స్‌తో ఉండాలని కొనుగోలుదారులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 125 సీసీ వెర్షన్‌లో భారత్‌లో అందుబాటులో ఉన్న టాప్ బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

2 / 5

బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది.

3 / 5

బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది.

4 / 5

టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

## ఇందులో నెలకు రూ.5000 ఇన్వెస్ట్ చేస్తే కోటి రూపాయలు!



ప్రతి ఒక్కరికి లక్షాధికారి కావాలనే కోరిక ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని మార్గాల ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. కొన్నింటిలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే మంచి రాబడి పొందవచ్చంటున్నారు నిపుణులు. అది చాలా చిన్న మొత్తం అయినప్పటికీ, అది కూడా ప్రతి నెలా మీరు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇప్పుడు మీరు లక్షాధికారి ఎలా అవుతారో మరింత తెలుసుకుందాం. ప్రతి వ్యక్తి తమ నెలవారీ ఆదాయంలో కొంత భాగాన్ని ఆదా చేసి మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టాలి. మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవచ్చు. మీరు మంచి లాభాలను కూడా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ప్రజలకు అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది పోస్ట్ ఆఫీస్ పథకాలలో పెట్టుబడి పెడితే, చాలామంది బ్యాంక్ లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్ %ూఖా%లలో పెట్టుబడి పెట్టడం ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

**మ్యూచువల్ ఫండ్లలో %ూఖా% పెట్టుబడికి మంచి ఎంపిక.**

ఈ రోజుల్లో చాలా మంది మ్యూచువల్ ఫండ్ లలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారు. మరోవైపు మీరు చాలా కాలం పాటు మ్యూచువల్ ఫండ్ క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు కోట్ల రూపాయల నిధులను కూడబెట్టుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాలిక పెట్టుబడి సిప్ ద్వారా గరిష్టంగా 12 శాతం రాబడిని పొందవచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ పథకం. అటువంటి సందర్భంలో మార్కెట్‌ను బట్టి రాబడి కూడా హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

**5000 సిప్‌తో కోటి రూపాయలు:**

మీరు మ్యూచువల్ ఫండ్ నెలకు రూ. 5000 దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెడితే, మీరు రూ. 1 కోటి వరకు నిధిని కూడబెట్టుకోవచ్చు. దీని కోసం, మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టాలి. మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5,000 పెట్టుబడి పెడితే మీరు మొత్తం రూ. 16,20,000 పెట్టుబడి పెడతారు. 12 శాతం రేటుతో మీరు 27 సంవత్సరాల తర్వాత మొత్తం రూ. 1,08,11,565 నిధిని అందుకుంటారు. దీనిలో మీకు మొత్తం రూ. 91,91,565 లాభం లభిస్తుంది టాప్-అప్ సాధారణ కంటే భిన్నంగా ఉంటుంది. టాప్-అప్ ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం వల్ల ఎక్కువ లాభాలు వస్తాయి. నిజానికి, టాప్-అప్ %ూఖా%లో మీరు ప్రతి నెలా మీ 10 శాతం పెంచాలి.

**మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?**

మీరు వరుసగా 20 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 10,000 పెట్టుబడి పెడితే, మీరు మొత్తం రూ. 24 లక్షలు పెట్టుబడి పెడతారు. మీరు 12 శాతం రాబడిని పొందితే 20 సంవత్సరాల తర్వాత మీకు మొత్తం రూ. 99.91 లక్షలు లభిస్తాయి. దీనిలో మీకు రూ. 75.91 లక్షల లాభం లభిస్తుంది.

## ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..



వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో నైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

## మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?




ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్‌ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్‌కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

**మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?**

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2..డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.

3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.

4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.

5.ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు తెలుస్తుంది.

**కోడ్‌తో తనిఖీ చేయాలా?**

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్‌లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్‌ను స్కాన్ చేయండి.

3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559